# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి  తెలంగాణ - రంగారెడ్డి  సంపుటి : 01  సంచిక : 28  శుక్రవారం , ఫిబ్రవరి 27 , 2026 ,  పేజీలు - 8 + 8  వెల : 1 /-




## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎవోయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 26 :** ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు

మిగతా2లో...

### భారతీయ విద్యాభవన్
# తరహాలో స్కూళ్లు

- మౌళిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 26 :** కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి

మిగతా2లో...

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు
- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్

**ఖమ్మం,ఫిబ్రవరి 26 :** తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలు తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీా




అందరికీ న్యాయం జరిగేవరకూ మీా పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీా అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి

మిగతా2లో...

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

- వలసదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం




**న్యూయార్క్,ఫిబ్రవరి 26 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదా రులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా

మిగతా2లో...

## సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు

- ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్
- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా




## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

- మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ
- ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక
- మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం
- అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు ఆదేశం



**హైదరాబాద్,ఫిబ్రవరి 26 :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో

మిగతా2లో...

## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీాదే

- శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సిఎం రేవంత్




### వెలుగుమట్ల బాధితులకు
## న్యాయం చేస్తాం

- వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే
- మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ఫిబ్రవరి 26 :** ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పేదలు కాంగ్రెస్ పేటెంట్ అని వ్యాఖ్యానించారు. తమది పేదల ప్రభుత్వమని తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆర్డర్ మేరకు వెలుగుమట్లలో భూదాన్ భూములని కులగొట్టింది వాస్తవమేనని చెప్పుకొచ్చారు. వెలుగుమట్లలో 2023లో బీఆర్ఎస్ కూడా అక్కడ ఇళ్లు కూలగొట్టిందని ప్రస్తావించారు. ఖమ్మంలో నష్టపోయిన నిరుపేదలందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అర్హులైన పేదలకు

మిగతా2లో...

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం




**హైదరాబాద్,ఫిబ్రవరి 26 :** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూ బాబా ద్, మెదక్, రాజన్న సిరిసిల్ల,

మిగతా2లో...

# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించ చాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాల ని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారం దరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పు కొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మా తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పు జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాల్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమం తా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదా కా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకు ంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

# నిందితులను అరెస్టు చేయండి.. పసికందు మృతి ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్సీ

**నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని**

**జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశం**

**బాధితులకు రక్షణ కల్పించి వెంటనే పరిహారం ఇవ్వండి**




**హైదరాబాద్,ఫిబ్రవరి 26 :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెరలో చోటుచేసుకున్న కులవివక్ష దాడి, పసికందు మృతిపై జాతీయ మానవహక్కుల క మిషన్ తీవ్రంగా స్పందించింది. ఘటన జరిగి ఇన్నిరోజులైనా నిందితులను అరెస్టు చేయకపోవడంలో పోలీసుల నిర్లక్ష్యంపై జోక్యం చేసుకున్నది. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పసికందు మరణంపై అడ్వకేట్ వినోద్ హిందుస్థానీ(దామెర వినోద్‌కుమార్) దాఖలు చేసిన ఫిర్యాదుపై క మిషన్ స్పందించింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను 4 వారాల్లోగా సమర్పించాలని ఆదేశిస్తూ నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు ఇచ్చింది. ఫిబ్రవరి 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబంపై అమాను ష దాడి జరిగింది. బాధితుల ఫిర్యాదు ప్రకారం.. కులం కారణంగా ఆలయంలోకి ప్రవేశా న్ని నిందితులు నిరాకరించారు. ఈ క్ర మం లో బాధితులపై దాడి చేయడమే కాకుండా, రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొకడంతో శిశువు మరణించింది. **పోలీసుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..** చట్టాన్ని బాధితుల పక్షాన అమలు చేయాల్సిన పోలీసులు తీవ్రంగా విఫలమయ్యారని అడ్వకేట్ వినోద్ హిందుస్థానీ తన ఫిర్యాదు లో పేరొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్ఐఆర్ నమోదుకు నిరాకరించారని ఆరోపించా రు. ఈ చర్యలు రాజ్యాంగ రక్షణను, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించడమేనని ఎన్‌హెచ్‌ఆర్సీ గుర్తించి ఆదేశాలు జారీ చేసిం ది. పోలీసుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతోపాటు పరిహారం అందించాలని కమిషన్ ఆదేశించింది. **కారకులపై చర్యలు తీసుకోండి: హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు బీఆర్ఎస్ నేత ఉపేంద్ర లేఖ** కుమ్మెర ఘటనలో రెండు నెలల పసికందు మృతికి కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను బీఆర్ఎస్ నేత ఉపేంద్ర కోరారు. ఈ మేరకు గురువారం చీఫ్ జస్టిస్‌కు లేఖ రాసినట్టు ఒక ప్రకటన విడుదల చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సభ్యస మాజం తలదించుకునే దారుణం వెలుగుచూసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఉపేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితు లయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్య దర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది. పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర – మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ – మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ – నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా – జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ – టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ – టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ – మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్– రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ – మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ – భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి – హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా – మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి – లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి – యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ – నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

# రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యా చరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతన ంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్ర మాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాల యం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ–ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

# ఇజ్రాయెల్–భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఃూగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కర ణలు, సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి.రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టాగంట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసు కోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది. ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.

# సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు

**అమరావతి,ఫిబ్రవరి 26 :** సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. ఏపీ వ్యాప్తంగా 'ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన 'ఆపరేషన్ చిన్నారి తల్లి' పోస్టర్‌ను మంగళగిరి డీజీపీ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు. చిన్నారులపై లైంగిక నేరాల నివారణెళి లక్ష్యంగా చర్యలు చేపట్టామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో జీరో పెండెన్సీ – 60 రోజుల్లో ఛార్జ్‌షీట్లు, స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతం పెంచుతున్నామని తెలిపారు. తరచూ లైంగిక నేరాలకు పాల్పడే వారిపై సెక్సువల్ ఆఫెండర్స్ షీట్స్ (ఃూక్షా) నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. సున్నిత ప్రాంతా ల్లో పటిష్టమైన రాత్రి గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లలో 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్'లపై అవగాహన కార్యక్రమాలు... చిన్నారుల తల్లులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. బాధితులకు కౌన్సిలింగ్, పునరావాస సహాయం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

**హైదరాబాద్,ఫిబ్రవరి 26 :** తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి' అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్–1, 171 మంది గ్రూప్–2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాటిచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కేటీఆర్ అండ్ కో చేసే గ్లోబల్ ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రమ్మంటే రారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ హక్కులు వదులుకోమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. అయినా వారి యూట్యూబులతో వంకర మాటలు మాట్లాడుతు న్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కమిషన్ వచ్చే పనులు మాత్రమే చేశారని.. అయినా ఆ ప్రాజెక్టులను తాము సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభం అవుతోందని.. పారిపోకుండా రండి అన్ని అంశాలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా రావాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ స్వార్థం వల్ల రాష్ట్రం 15ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహించారు.

# సిఎం రేవంత్‌లో హిమాచల్ మంత్రి భేటీ



**హైదరాబాద్,ఫిబ్రవరి 26 :** హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.

# 'సారండా' అడవుల్లో మరో అపరేషన్ - మావోయిస్టు అగ్రనేతలే లక్ష్యంగా బలగాల కూంబింగ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** మవోయిస్టుల ఎరివేతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం గడువు ముగుస్తున్న నేపథ్యంలో భద్రతా బలగాలు కొత్త ప్రాంతాలపై మరింత దృష్టిసారించాయి. దండకారణ్యంలోని అబూజ్‌మడ్, నేషనల్‌పార్క్, కర్రెగుట్టల వంటి తదితర ప్రాంతాల్లో విస్తృత కూంబింగ్?తో మావోయిస్టు కార్యకలాపాలను చాలా వరకు నియంత్రించిన బలగాలు ఈసారి సారండా అడవులపై గురి పెట్టారు. ఝార్ఖండ్ రాష్ట్రం పశ్చిమ సింగ్?భూమ్, సరాయికెలా రీజియన్లు, తూర్పు సింగ్?భూమ్? సరిహద్దులతో పొడవైన సాల్? వృక్షాలకు ప్రసిద్ధి చెందిన ఈ అడవులు 850 చదరపు కి.మీ.ల విస్తీర్ణంలో, 700లకుపైగా కొండలతో అచ్చం కర్రెగుట్టలను పోలి ఉంటాయి. తాజాగా మావోయిస్టు పార్టీలో క్రియాశీలంగా ఉన్న ఏకైక పొలిట్‌బ్యూర్ సభ్యుడు మిసిర్?బెస్రా అలియాస్? సునిర్?మాల్?, తెలంగాణకు చెందిన అగ్రనేత పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్ మరి కొంతమంది కేడర్?తో కలిసి అక్కడే ఉన్నారనే పక్కా సమాచారంతో బలగాలు లోపలికి వస్తున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు అగ్రనేత మిసిర్‌బెస్రాగతంలో 15 మంది ఎన్‌కౌంటర్ : సారండా అడవుల్లో నెల రోజుల క్రితం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పతిరాం మాంజీ అలియాస్ అనల్‌దాతో పాటు 15 మంది సభ్యులు మృతి చెందారు. ఈ క్రమంలో మిసిర్‌బెస్రా, పసునూరి నరహరి కేడర్?లో కలిసి మరింత దట్టమైన అడవుల్లోకి వెళ్లారనే సమాచారంతో బలగాలు అడవులను చుట్టుముడుతున్నట్లు తెలుస్తోంది. కూంబింగ్?ను మరింత విస్తృతం చేసినట్లు సమాచారం. ఆపరేషన్ కేజీహెచ్-2 పేరుతో కూంబింగ్ : గత సంవత్సరంలో ఆపరేషన్ బ్లాక్? ఫారెస్ట్‌పేరిట కర్రెగుట్టలపై దాదాపు మూడు వారాలపాటు మావోయిస్టు మధ్య విస్తృతస్థాయిలో దాడులు జరిగాయి. దీన్ని నిర్వహించిన కేంద్ర బలగాలు తాజాగా ఆపరేషన్ కేజీహెచ్?-2 పేరుతో అక్కడే కూంబింగ్? చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇందులో భాగంగా కీలకనేత మావోయిస్టు కేడర్? కోసం గాలిస్తునే కర్రెగుట్టలపై గతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర్ల వివరాలను రాబట్టడానికి ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారు. ఇప్పటివరకు 89 ఐఈడీలను తీసివేశారు. ఎన్‌కౌంటర్‌లో 19 మంది మావోయిస్టులు మృతి : ఈ మధ్య మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్? చురుగ్గా సాగుతోంది. గత రెండు నెలల కిందట బీజాపుర్?- దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. డిసెంబర్? 3వ తేదీన ఇరువర్గాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు, ముగ్గురు డీఆర్?జీ జవాన్లు మృతి చెందారు. అంటే మొత్తంగా డిసెంబర్? 3, 4 తేదీల్లో జరిగిన ఎన్?కౌంటర్?లో 19 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. ఈ మేరకు ఘటనా స్థలంలో మావోయిస్టుల మృతదేహాలతో పాటు పెద్దఎత్తున ఆయుధ, పేలుడు సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్?కౌంటర్లు, లొంగుబాట్ల కారణంగా జనజీవన స్రవంతిలోకి : మరోవైపు గతేడాదిలోనే కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, బాలకృష్ణ, కట్టా రామచంద్రారెడ్డి, గణేశ్?, హిడ్మా, కడారి సత్యనారాయణరెడ్డి లాంటివారు మృతి చెందడంతో అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాల్?, బండి ప్రకాశ్, చంద్రన్న? అనారోగ్యం వల్ల, ఆశన్న లొంగిపోవడంతో ఈ అడవి మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలవడం లాంటి ఘటనలతో మావోయిస్టుల పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. వీరందరికీ దాదాపు నాలుగున్నర దశాబ్దాల చరిత్ర కలిగి ఉంది.

## భారీ అగ్ని ప్రమాదం ఎగసిపడుతున్న మంటలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నెం.36లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగళగౌరి షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పుతున్నారు. మూడు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేస్తున్నారు. షాపింగ్ మాల్‌లో ఉన్న వస్త్రాలు, ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. షాపింగ్ మాల్‌లో వెల్డింగ్ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో షాపింగ్ మాల్‌లో నలుగురు వ్యక్తులు ఉండగా.. వారు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ అగ్ని ప్రమాదం కారణంగా జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 36 ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ప్రమాదంలో మొదటి నాలుగు అంతస్తులు పూర్తిగా దగ్ధమ్యయాయి. ఒక సిలిండర్ బ్లాస్ట్ కావడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మొదటి మూడు అంతస్తుల్లో ఉన్న వస్త్రాలు, ఇతర సామగ్రి కాలి బూడిదయ్యాయి. ఇంక ఎవరైనా చిక్కుకుని ఉంటారనే అనుమానంతో ముందుగా అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచారు. దట్టమైన పొగలు రావడంతో లోపలికి వెళ్లేందుకు ఫైర్ సిబ్బంది కాస్త ఇబ్బంది పడ్డారు. పోలీసులతో పాటు హైడ్రా అధికారులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

## ధన్బాద్ గ్రామ సమస్యలపై జీఎం శాలెం రాజుకు వినతి



**రుద్రంపూర్, ఫిబ్రవరి 26 :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రభావిత ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామ పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెం రాజుకు ధన్బాద్ ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు కీలక సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ పరిధిలో సులబ్ కాంప్లెక్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీలైనంత త్వరగా సులబ్ కాంప్లెక్స్‌ను పునర్నిర్మించాలని కోరారు. అలాగే సింగరేణి నుండి వచ్చే కాలువలను నిరంతరం శుభ్రపరచాలన్నారు. గ్రామ ప్రజలు ముఖ్యంగా తాగునీటి కొరతతో అవస్థలు పడుతున్న నేపథ్యంలో పబ్లిక్ ట్యాప్స్ ఏర్పాటు చేయాలని, గతంలో రుద్రంపూర్, గౌతంపూర్ గ్రామ పంచాయతీలకు కేటాయించినట్లే ధన్బాద్ గ్రామ పంచాయతీకి కూడా ఆర్వో వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని కోరారు. దీంతో పంచాయతీ పరిధిలోని ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే గ్రామ పంచాయతీ ఆర్చ్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ అంశాలపై జీఎం శాలెం రాజు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీదేవి, మోతి తదితరులు ఉన్నారు.

# రిజిస్ట్రేషన్లకు కొత్త విధానం వచ్చినా ఏజెంట్లదే రాజ్యం!



**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ల ప్రమేయం తగ్గించి, కొను గోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా సర్కార్ వన్ టైమ్ పాస్‌వర్డ్ విధానం అమల్లోకి తెచ్చింది. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో కొత్త విధానంపై అవగాహన కల్పిస్తూ, సలహాలిచ్చేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అమలుకు నోచు కోవట్లేదు. దీంతో కొనుగోలుదారులకు వచ్చిన ఓటీపీని దస్తావేజు లేఖరులకు చెప్పి వారి ద్వారానే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఆచరణ లోపాలతో ప్రజలకు తప్పని తిప్పలు : రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు సర్కార్ ఓ అడుగు ముందుకేసింది. కానీ ఆచరణలో లోపాలతో వినియోగదారులకు తిప్పలు తప్పట్లేదు. ఓటీపీ విధానంతో కొనుగోలుదారులు నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా ప్రభుత్వం సౌలభ్యం కల్పించింది. ఇదంతా బాగానే ఉన్నా, నల్గొండ జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఎక్కడా కనిపించట్లేదు. కాస్త చదువుకున్న వారైనా నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేస్తే పని పూర్తయ్యే పరిస్థితులు లేవు. సొంతంగా వెళ్తే ఫలానా దస్త్రాలు లేవు, అవి కావాలి, ఇవి కావాలి అంటూ అధికారులు కొర్రీలు పెట్టడం సాధారణమైంది. దస్తావేజు లేఖరులు, వారి ఏజెంట్లు, దళారులు అడిగిన కాసులు ముట్టచెబితేనే ఫైలు ముందుకు కదులుతోంది. తప్పనిసరి పరిస్థితుల్లో మధ్యవర్తులను ఆశ్రయించి స్థిరాస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వస్తోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా : రిజిస్ట్రేషన్ కోసం ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఇందులో కొనుగోలుదారు, అమ్మకందారు వివరాలు, భూమి వివరాలు పొందుపరచాలి. తర్వాత ఆ దస్తావేజులు సబ్ రిజిస్ట్రార్ వద్ద పరిశీలన, కంప్యూటరీకరణ, చెక్ లిస్టు ప్రక్రియకు వెళ్తాయి. మళ్లీ సబ్ రిజిస్ట్రార్ వద్దకు రాగానే ఆయన తన వేలిముద్ర ద్వారా లాగిన్ చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తారు. ఫొటోలు దిగడం, వేలిముద్రలు వేయడం వంటి పనులు కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. వీటన్నిటిపై సరిగ్గా అవగాహన కల్పించే వాళ్లు లేకపోవడంతో చాలా మంది ప్రైవేటుగా రైటర్ల వద్దకు వెళ్లి, అక్కడే డాక్యుమెంటేషన్ చేయిస్తున్నారు. వారు అన్నీ కలిపి ప్రభుత్వ రుసుముల కంటే అదనంగా బాదుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అవగాహన కల్పిస్తే మేలు : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఓటీపీ విధానంతో ఆన్‌లైన్‌లో దస్తావేజులను ఉపయోగించుకునే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. చివరకు తమ దస్తావేజు సరిగా ఉండాలంటే ప్రైవేటు రైటర్ల వద్దకే వెళ్లాలని సబ్ రిజిస్ట్రార్ సిబ్బందే పంపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కార్యాలయ వేళలు ముగిసిన తర్వాత డాక్యుమెంట్‌కు ఇంత అని పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఓటీపీ విధానంపై అవగాహన కల్పించాలని కోరుతున్నారు. గతంలో సబ్?రిజిస్ట్రార్? కార్యాలయాల్లో మధ్యలో ఉండే ఏజెంట్లు, రిజిస్ట్రార్? మధ్య ఒప్పందం కుదిరి ఒక ఫైల్?కు ఇంత రుసుము చెల్లించాలని కస్టమర్?పై వేసే పరిస్థితి ఉండేది. పాత పద్ధతి స్థానంలో ఓటీపీ విధానం తీసుకొచ్చి, ఫైల్? సబ్?మిట్ చేసి ఓటీపీ నంబర్ ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ అయిపోతుంది. కానీ ఇప్పుడున్న టెక్నాలజీపై చాలా మందికి పరిస్థతి. రూ.3-6 వేలు చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది"- సలీం, స్థానికుడుదళారులను ఆశ్రయించొద్దు : రిజిస్ట్రేషన్ ఇతర సేవల కోసం లేఖరులు, ఏజెంట్లు, దళారులను సంప్రదించాల్సిన అవసరం లేదని నల్గొండ ఇంఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ వెంకట్ రెడ్డి తెలిపారు. కార్యాలయానికి వచ్చి సందేహాలు అడిగితే పూర్తి సమాచారం అందించేలా సిబ్బంది అందుబాటులో ఉన్నారని అంటున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఓటీపీ విధానం అవగాహన కల్పిస్తే అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలందుతాయని వినియోగదారులు కోరుతున్నారు.

# ఖర్గేని కలిసిన జగ్గారెడ్డి అసలు విషయమిదే.



**ఢిల్లీ, ఫిబ్రవరి 26 :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి (గురువారం) ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశా రు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడు సార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనువ ంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ : ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్



**ఆత్మకూరు.ఎస్, ఫిబ్రవరి 26 :** ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని ఆత్మకూరు.ఎస్ ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నియమాల పట్ల ప్రజలకు సూచనలు చేశారు. అధిక వేగం, మద్యం మత్తులో, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. వాహన పరిమితికి మించి ప్రయాణికులను, వస్తువులను రవాణా చేయకూడదని, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదరని ఎస్ఐ పేర్కొన్నారు.

# మార్చి 1 నుంచి కొత్త వాహనాలపై 'భద్రత పన్ను'




**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. మార్చి 1 నుంచి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ అయ్యే అన్ని కొత్త వాహనాలపై 'రహదారి భద్రత పన్ను' విధిస్తూ రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త పన్ను కారణంగా ద్విచక్ర వాహనాలు, కార్లు మరియు ఇతర భారీ వాహనాల ధరలు పెరగనున్నాయి. జీఎస్టీ ఉపశమనం తర్వాత మళ్లీ భారమేనా? కేంద్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో చేపట్టిన జీఎస్టీ సంస్కరణల వల్ల వాహనాలపై పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింది. దీనివల్ల వాహనాల ధరలు గణనీయంగా తగ్గి, విక్రయాలు జోరందుకున్నాయి. అయితే, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం విధిస్తున్న ఈ భద్రత పన్ను వినియోగదారులపై అదనపు భారాన్ని మోపనుంది. ఈ కొత్త పన్ను ద్వారా రాష్ట్ర ఖజానాకు సుమారు రూ. 270 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఎవరెవరు ఎంత పన్ను చెల్లించాలి కొత్త నిబంధనల ప్రకారం, వాహనాల రకాన్ని బట్టి పన్ను మొత్తాన్ని ప్రభుత్వం ఖరారు చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి: ద్విచక్ర వాహనాలు అన్ని రకాల బైకులు, స్కూటర్లపై రూ. 2,000 పన్ను విధించారు. తేలికపాటి వాహనాలు : వ్యక్తిగత కార్లు మరియు ఇతర చిన్న వాహనాలు ఈ పరిధిలోకి వస్తాయి. వీటిపై రూ. 5,000 అదనపు పన్ను పడుతుంది. ఇతర వాహనాలు: 4 నుంచి 7 సీట్ల సామర్థ్యం ఉన్న ప్యాసింజర్ ఆటోలు, బస్సులు మరియు ఇతర భారీ వాహనాలపై రూ. 10,000 వరకు పన్ను వసూలు చేయనున్నారు. ఈ పన్నును వాహన రిజిస్ట్రేషన్ సమయంలోనే రవాణా శాఖకు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ వాదన ఏంటి?రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, రహదారుల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడమే ఈ పన్ను ఉద్దేశమని రవాణా శాఖ వెల్లడించింది. ఈ నిధులను ప్రమాదాల నివారణ చర్యలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఆధునీకరణ మరియు అవగాహన కార్యక్రమాల కోసం వినియోగించనున్నారు. అయితే, సామాన్యులు మాత్రం జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన ఊరటను ఈ కొత్త పన్ను తుడిచిపెట్టేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాలు విధి రాత కాదు.. నిర్లక్ష్య ఫలితమే



**నర్సాపూర్ :** రోడ్డు ప్రమాదాలు( విధి రాత కాదని, నిర్లక్ష్య ఫలితమేనని జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస్ రావు) వెల్లడించారు. గురువారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ ఐటీ కళాశాలలో పోలీస్ ఆధ్వర్యంలో అరైవ్- అలైవ్ వగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోడ్డు భద్రతకు బ్రాండ్ అంబాసిడర్ కావాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఎవరి ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా నూతన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భారతదేశంలో ప్రతిరోజు సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 1.6 లక్షల మంది మృతి చెందారని, సుమారు 3 లక్షల మంది గాయపడ్డారని తెలిపారు. మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది మృతి చెందగా 631 మంది గాయపడ్డారని గుర్తుచేశారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమేనని ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని ఆవేధన వ్యక్తం చేశారు.

## AI విప్లవంతో యువత భవితపై ఆందోళన మోడీ ప్రభుత్వ విధానాలతోనే ఈ ముప్పు




**హైదరాబాద్:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కృత్రిమ మేధస్సు ప్రభావం శరవేగంగా విస్తరిస్తున్న సమయంలో భారతదేశంలోని వంటి ప్రముఖ ఐటీ సంస్థల్లో కలవరం మొదలైందని.. ఈ పరిణామాలు దేశ యువత భవిష్యత్తు, ఉద్యోగ భద్రతపై తీవ్రమైన ఆందోళనలను కలిగిస్తున్నాయని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖా బోయలపల్లి తెలిపారు. మీడియా ప్రకటనలో ఆమె.. గత రెండు దశాబ్దాలుగా భారత ఐటీ రంగం దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలిచిందని పేర్కొన్నారు. లక్షలాది యువతకు స్థిరమైన, గౌరవప్రదమైన ఉద్యోగాలను అందిస్తూ, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించిందని ఆమె చెప్పారు. ప్రపంచంలోని అతిపెద్ద టెక్నాలజీ సంస్థలు భారతీయుల ప్రతిభపై ఆధారపడి పనిచేశాయని, దీనివల్ల భారతదేశం "గ్లోబల్ టాలెంట్ హబ్"గా ఎదిగిందని రేఖ గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం ~ఆ× ఆధారిత ఆటోమేషన్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం, కొత్త నియామకాలు మందగించడం, ముఖ్యంగా ఫ్రెషర్స్‌కు అవకాశాలు తగ్గిపోవడం వంటి పరిస్థితులు యువతలో అన్నారు. విధానపరమైన లోపంఒకప్పుడు ప్రపంచం

## ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ కు చుక్కెదురు.. నాన్ -బెయిల్ వారెంట్ జారీ



**గుంటూరు జిల్లా:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఐపీఎస్ సునీల్ నాయక్‌పై గుంటూరు న్యాయ స్థానం నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. దీంతో బిహార్‌లో ఐజీగా ఉన్న సునీల్ నాయక్‌ను అరెస్ట్ చేసే ప్రయత్నంలో ఏపీ పోలీసులు ఉన్నారు. కొంతకాలంగా విచారణకు హాజరు కాకుండా తప్పించుకుంటున్నారు సునీల్ నాయక్. గుంటూరు కోర్టులో పోలీసులు (బుధవారం) నాన్-బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలోనే గురువారం గుంటూరు కోర్టు ఆయనపై నాన్-బెయిలబుల్ అరెస్ట్ వారెంట్() జారీ చేస్తూ నిర్ణయం తీసుకుంది.అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో సునీల్ నాయక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఐపీఎస్ అధికారులు పి.వి.సునీల్ కుమార్, పి.సీతారామాంజనేయులు, సునీల్ నాయక్ ప్రధాన నిందితులుగా ఉన్నారు.

## విజయవాడ సిట్ ఆఫీస్‌లో లొంగిపోయిన ముప్పిడి అవినాశ్‌రెడ్డి



**అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడు, పరారీలో ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డి గురువారం విజయవాడసిట్ ఆఫీస్‌లో లొంగిపోయారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో-ూ-7గా ఉన్న అవినాశ్‌రెడ్డి.. గతంలో ఏపీ హైకోర్టులో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో అప్పటి నుంచి అవినాశ్ రెడ్డి పరారీలో ఉన్నాడు.మంగళవారం జరిగిన విచారణలో ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. అవినాశ్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదని, ఈనెల 26వ తేదీ లోపల సంబంధిత విచారణాధికారి ముందు స్వయంగా లొంగిపోవాలని డెడ్ లైన్ విధించిన విషయం తెలిసిందే. చట్టం ముందు లొంగిపోయిన తర్వాతే నిబంధనల ప్రకారం సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలోనే గురువారం విజయవాడ సిట్ ఆఫీస్‌లో లొంగిపోయారు అవినాశ్ రెడ్డి.

## ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్‌గా ఓబులమ్మ



**కడప:** జడ్పీ సీఈవో సి.ఓబులమ్మను అనంతపురం హబ్‌లోని ఏపీ టూరిజం డెవల్‌పమెంట్ కార్పొరేషన్ లిమిటేడ్‌లో రీజనల్ డైరెక్టర్‌గా నియమించారు. బుధవారం ఏపీ టూరిజం శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. జడ్పీ శాఖ పరిధిలో డివిజనల్ డెవల్‌పమెంట్ అధికారిగా ఉన్న ఆమెను 2024లో టీడీపీ ప్రభుత్వం డిప్యుటేషన్ ప్రాతిపదికన కడప జడ్పీ సీఈవోగా నియమించింది. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రెండు వారాల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డీడీవోలలో 74 మందికి సీనియారిటీ, రోస్టర్ పాయింట్ల ప్రకారం పదోన్నతులు కల్పించింది.ఈ మేరకు వారిని జడ్పీ సీఈవోలు, డ్వామా, డీఆర్‌డీఏ పీడీలుగా త్వరలో నియమించనుంది. అయితే పదోన్నతుల జాబితాలో సి.ఓబులమ్మ లేకపోవంతో ఆమె కొనసాగుతున్న జడ్పీ సీఈవో పోస్టుకు పదోన్నతులు పొందిన వారు రానున్నారు. ఈ నేపథ్యంలో ఓబులమ్మను ఏపీ టూరిజం డెవల్‌పమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో రీజనల్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## సభ్యత్వం ఉంటేనే పదవి జనసేన నాయకుడు షేక్ రియాజ్



**పుట్టపర్తి:** జనసేన పార్టీలో సభ్యత్వం లేనివారికి ఎలాంటి ప్రభుత్వ నామినేటెడ్ పదవులు లభించవని హిందూపురం పార్లమెంట్ జనసేన సమన్వయకర్త షేక్‌రియాజ్ తెలిపాడు. జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమ సన్నాహక సభను పుట్టపర్తిలో నిర్వహించారు. సమావేశానికి షేక్‌రియాజ్‌తో పాటు అహుడా చైర్మన్ టీసీ వరుణ్, రాష్ట్రనాయకుడు మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, మణిప్రియ, కదిరి మార్కెట్ యార్డు చైర్మన్ చౌదరి, బ్లూమూన్ శివశంకర్, కొత్తచెరువు మార్కెట్‌యార్డు చైర్మన్ పూలశివప్రసాద్, రాప్తాడు పవన్ పాల్గొన్నారు.ఈసందర్భంగా రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజక వర్గాల్లో సమన్వయకర్తలను నియమించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 26 నుంచి ఉద్యమంలా చేపట్టనున్నట్లు తెలిపారు. టీసీ వరుణ్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని కోరారు. చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు.పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ 14రోజులపాటు జరిగే సభ్యత్వ నమోదును విజయవంతం చేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, మండల కన్వీనర్లు అల్లాడి జయరాం, మేకల ఈశ్వర్, మహేశ్, గోరంట్ల సంతోస్, గూడా సోము, పూల గోవర్ధన్, వెంకటేషు, సురేష్, కమ్మల నరేష్, కదిరి జయశ్రీ పాల్గొన్నారు.

# డయేరియా ప్రాంతంలో కేంద్రమంత్రి పర్యటన.. వైసీపీపై తీవ్ర విమర్శలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26:** డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు (గురువారం) పర్యటించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం శ్రీకాకుళం కార్పొరేషన్‌లో డయేరియా అదుపులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం డయేరియా వ్యాప్తి జరుగుతుందని తెలిసిన వెంటనే అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతానికి 102 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారని.. మొత్తం 120 కేసులు రిపోర్ట్ అయ్యాయని వెల్లడించారు. ప్రజలను ఆదిలోనే అప్రమత్తం చేయటంతో ప్రాణనష్టం నివారించగలిగామని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని అన్నారు. మంచినీటి సమస్య ఉందనే అపోహలు ఉన్నాయని... దానిపై మరింత విస్తృతంగా పరీక్షలు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చకు రాగలరా అంటూ



వైసీపీకి సవాల్ విసిరారు కేంద్రమంత్రి. గత ప్రభుత్వంలో పనులన్నీ అయినవారికి కేటాయించి డబ్బులు తినేశారని ఆరోపించాఇ చారు. రూ.100 కోట్లు పైగా గ్రాంట్స్ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. డయేరియా విషయంలోనూ వైసీపీ శవ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో కాంట్రాక్టులు సిండికేట్ చేసి కమిషన్లు తీసుకున్నారని కేంద్రమంత్రి ఆరోపించారు.విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలు.. వారి హయాంలో ఎందుకు పనులు మొదలు పెట్టలేదని కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రశ్నించారు. డయేరియా వల్ల చనిపోయిన ఒకరికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని.. మిగతా వారి మరణాలపై పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వైసీపీ నేతలు.. ప్రజల చావులను కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ కూర్మారావు సేవలు కార్పొరేషన్‌కు అవసరమని అన్నారు. హీట్ ఆఫ్ మూమెంట్‌లో ఆయన్ను సస్పెండ్ చేశారని.. దీనిపై ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పారు. కమిషనర్ కూర్మారావు విధుల్లో చేరిన 20 రోజుల్లో మంచి పనులు చేపట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# పోలవరం - నల్లమల సాగర్‌తో తెలుగు రాష్ట్రాలకు లాభం

అమరావతి, ఫిబ్రవరి 26 : పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలిస్తామని పేర్కొన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు.నీటి భద్రతపైనే ప్రధాన దృష్టి.సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. 2047 విజన్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రతపైనే దృష్టి సారించిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇవ్వడం ద్వారా జలాలను అత్యంత విలువైన వనరుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి నది నుంచి సగటున ఏడాదికి 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని వివరించారు.నదులను అనుసంధానిస్తే సమస్యల పరిష్కారం..వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గంగా-కావేరీ అనుసంధానం జరగాలన్నది తన ప్రగాఢమైన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. గంగా - కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని ప్రస్తావించారు. నదులు అనుసంధానం చేసి, తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా ద్వారా 738 కిలోమీటర్ల మేర కాలువలను విస్తరించి కుప్పంలో పరమ సముద్రం చెరువు వరకూ నీరిచ్చామని వివరించారు. మడకశిర వరకూ నీళ్లు తీసుకెళ్లి ఆ ప్రాంత దాహార్తిని తీర్చామన్నారు. ఏపీలో కట్టిన ప్రాజెక్టులన్నీ టీడీపీ, కూటమి హయాంలో వచ్చినవేనని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నామని చెప్పారు. ఎన్టీఆర్ హయా




ంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రస్తావించారు. సాగునీటిపై 2014 నుంచి 2019లో రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గడిచిన 20 నెలలుగా రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చు చేయగలిగామని వివరించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకూ నీరిచ్చి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేసి 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని వెల్లడించారు. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురంతో సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు భరోసా కల్పించారు.ఆ జిల్లాలను సస్యశ్యామలం చేస్తా.ఆర్థిక ఇబ్బందులున్నా కూడా మార్కాపురం, ఒంగోలు జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. 30 ఏళ్ల ముందు ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి.. మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2500 కోట్ల మేర ఇంకా ఖర్చు చేయాల్సి ఉందని వివరించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ క్రెడిట్ మొత్తం వైసీపీనే చోరీ చేస్తోందని ఆగ్రహించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే జగన్ రెడ్డి రిబ్బన్ కట్ చేశారని ఎద్దేవా చేశారు. కుప్పంలోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో పోశారని విమర్శి ంచారు. చేశారని ధ్వజమెత్తారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. డయాఫ్రాం వాల్‌ను గోదాట్లో కలిపేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. పుష్కరాలకంటే ముందు ఆ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మాటిచ్చారు. చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాలకు నీరు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. రిజర్వాయర్లకి జలకళ.1312 టీఎంసీల నీటిని ఏపీ ప్రాజెక్టుల్లో నిల్వ చేసుకునే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యాని ంచారు. 'ప్రస్తుతం 793 టీఎంసీల నీటితో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లూ కళకళలాడుతున్నాయి. మే 15 తేదీన నారుమళ్లకు నీరిచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. 16 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సాగుతో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉంది. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నాం. ఏపీ వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపునకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సగటున 7 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నాయి. భూగర్భజలాలు గణనీయంగా పెరగటంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా వినియోగం కూడా తగ్గింది. తద్వారా రూ.91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యింది. ఏపీలో 50 శాతం గ్రీన్ కవర్ పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్క తిరుమలలోనే 89 శాతం మేర పచ్చదనం ఉంది.లకావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్టుకున్నాయో చూశాం. నీరుంటే ఎలాంటి సమస్యలూ రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నాను. వ్యవసాయానికి, పరిశ్రమలకు నీరు ఇవ్వడంతో పాటూ ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యాన్ని సాధించినట్లే. తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకూ నీరిచ్చే ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు బ్లూ ప్రింట్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం' అని సీఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఏపీ శాసనసభలో అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

**అమరావతి, ఫిబ్రవరి 26:** ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లును రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. అసైన్డ్ భూములను సౌర విద్యుత్ సంస్థలకు లీజుకు ఇచ్చేలా చట్టసవరణ చేశామని.. హరిత ఇంధన సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కర్బన ఉద్గారాలు సున్నాకు తీసుకురావటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు.గతంలో ఇలాంటి ప్రాజెక్టులకు అసైన్డ్ భూములు తీసుకోవడం సాధ్యమయ్యేది కాదని, చట్ట సవరణ ద్వారా అసైన్డ్ భూములు లీజుకు ఇచ్చే వెసులుబాటు కలుగుతోందని మంత్రి తెలిపారు. తద్వారా అసైన్డ్ భూముల యజమానులకు అద్దె రూపంలో



ఆదాయం వస్తుందన్నారు. రెండేళ్లకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వాలు కలిపి 35 లక్షల ఎకరాల భూములను అసైన్డ్ చేశాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అసైన్డ్ భూములు చాలా చోట్ల చేతులు మారాయని.. పేదల నుంచి భూములు తీసుకున్నవారు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అసలు లబ్ధిదారులకే లీజు డబ్బు అందేలా చూడాలని సూచించారు. కొన్ని చోట్ల అసైన్డ్ భూముల్లో పండ్ల తోటలు సాగు చేస్తున్నారని, అలాంటి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ హయాంలో భూముల ఫ్రీ-హోల్డ్‌లో కుంభకోణం జరిగిందని, దీనిపై ప్రభుత్వం సమగ్ర చేపట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

# తిరుమల లడ్డూపై చర్చ.. మండలిలో ఆందోళనలు

**అమరావతి, ఫిబ్రవరి 26:** ఏపీ శాసనమండలిలో తిరుమల లడ్డు అంశంపై స్వల్పకాలిక చర్చను ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ప్రారంభించారు. చర్చ సందర్భంగా అధికార, విపక్ష సభ్యుల ఆందోళనలతో గందరగోళం ఏర్పడటంతో సమావేశాల ను ఛైర్మన్ (శుక్రవారం) వాయిదా వేశారు. స్వల్పకాలిక చర్చలో భాగంగా తొలుత వైసీపీ సభ్యుడు పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు ఛైర్మన్. చర్చ సాగుతుండగా ప్రభుత్వం తరఫున స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు తనకు అవకాశం కల్పించాలని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.స్వల్పకాలిక చర్చలో స్టేట్‌మెంట్ చేసే అవకాశం మంత్రికి ఉండదని.. రిప్లై మాత్రమే ఉంటుందని మండలి ఛైర్మన్ స్పష్టం చేశారు. స్టేట్‌మెంట్ కాపీలు సిద్ధం చేయాలని మండలి ఛైర్మన్ లేఖ రాశారని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తన అనుమతి లేకుండా



ఆ లేఖ సిద్ధం చేశారని ఛైర్మన్ తెలిపారు. తిరుమల లడ్డూపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందుగా ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్‌కు అవకాశం కల్పించాలన్నారు మంత్రి.చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. దేవదేవుడి ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. తిరుమల లడ్డూపై సభలో చర్చ చేపట్టాలని వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం, గందరగోళం ఏర్పడింది. ఈ నేపథ్యంలో శాసనమండలి సమావేశాలను వాయిదా వేస్తున్నట్లు మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు.

# కొత్త చట్టం.. ఇకపై గ్రామ, వార్డు సచివాలయాలను ఎలా పిలుస్తారంటే

అమరావతి, ఫిబ్రవరి 26: ఏపీ శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాలను ఇకపై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా పిలుస్తారు. గురువారం మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తోందని, ఈ విజన్‌కు అనుగుణంగా సచివాలయాల విధుల్లో మార్పులు చేశామని మంత్రి వివరించారు. అందుకు తగినట్లుగా సచివాలయాల పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మారుస్తూ చట్ట సవరణను ప్రతిపాదించినట్లు తెలిపారు.దీనిపై ఈ ఏడాది జనవరిలో గవర్నర్ గెజిట్ ద్వారా ఆర్డినెన్స్ జారీ చేశారన్నారు మంత్రి. సచివాలయాలు చాలా చోట్ల అద్దె భవనాల్లో నడుస్తున్నాయని,




ప్రభుత్వ భవనాలున్న చోటికి వాటిని మారుస్తున్నామని మంత్రి తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తామని, అన్ని విభాగాల్లో సిబ్బందికి పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని గవర్నింగ్ బాడీగా నియమించామని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు.రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడ ుతూ.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ఈ చట్ట సవరణ ఉపయోగపడుతుందన్నారు. స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల పేర్లు ప్రజలను మానసికంగా సిద్ధం చేస్తాయని అన్నారు. రాయల సీమలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉండటంతో అక్కడి సిబ్బం దిలో హార్టికల్చర్ నిపుణులను నియమించవచ్చని సూచించారు. అభివృద్ధికి అసలైన చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలన్నా రు. సంపద సృష్టించే క్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు.

# అజిత్ విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేయాలి'- వేలాది మందితో రోహిత్ పవార్ ఆందోళన



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలోని బారామతిలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు చెందిన విమాన ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే రోహిత్ పవార్ భారీ స్థాయిలో ఆందోళనకు దిగారు. వేలాది మంది కార్యకర్తలతో కలిసి ఆయన బారామతి తాలూకా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పట్టుబట్టారు. ఎందుకు ప్రయాణానికి అనుమతిచ్చారు? ఇప్పటికే ఘటనపై గత కొన్ని రోజులుగా ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయని, ప్రమాదానికి అసలు కారణాలేంటో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రోహిత్ పవార్ స్పష్టం చేశారు. వీఎస్ఆర్ కంపెనీ నిర్వహణలో నడిచిన విమానం సాంకేతిక లోపాలతో ఉండగా ఎందుకు ప్రయాణానికి అనుమతిచ్చారని ఆయన ప్రశ్నించారు. పోలీసులు భారీ బందోబస్తుపోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఉదయం నుంచే భారీగా ప్రజలు గుమికూడారు. అజిత్ దాదా అమర్ రహే, దోషులపై చర్యలు తీసుకోండి, పూర్తి దర్యాప్తు చేయాలి అంటూ నినాదాలతో ప్రాంతం మారుమోగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే సమయంలో రోహిత్ పవార్ మీడియాతో మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్‌డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఇటీవల విడుదల చేసిన నివేదికలో వీఎస్ఆర్ కంపెనీ పలు నిబంధనలు పాటించలేదని తేలిందన్నారు. మిగిలిన విమానాలను గ్రౌండ్ చేసిన తర్వాత కూడా లోపాలున్న విమానాన్ని అజిత్ పవార్ ప్రయాణానికి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. విమానానికి ఎయిర్‌వర్తినెస్ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యత తెలిసినా కూడా! అలాగే ఫ్లైట్ ప్లానింగ్ బాధ్యత వహించిన ఏరో కంపెనీ వాతావరణం క్లియర్‌గా ఉందని తెలిపిందని, అయితే ప్రమాదం ఎలా జరిగిందో విచారణలో తేలాలన్నారు. బాధ్యత తెలిసినా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, సంబంధిత వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇప్పటికే ముంబయిలోని మెరైన్ డ్రైవ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసామని, కానీ కేసు నమోదు కాలేదని తెలిపారు. సాంకేతిక విచారణ వేగవంతంచట్ట ప్రకారం జీరో ఎఫ్ఐఆర్ ఎక్కడైనా నమోదు చేయవచ్చని, సుప్రీంకోర్టు తీర్పులు కూడా ప్రజలకు ఆ హక్కు ఇచ్చాయని గుర్తు చేశారు. అందుకే నేరుగా బారామతిలో కేసు నమోదు చేయించేందుకు వచ్చామని చెప్పారు. సందర్భంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ), డీజీసీఏ నివేదికలు కీలకమని పార్టీ నేతలు పేర్కొన్నారు. బ్లాక్ బాక్స్ సురక్షితంగా ఉందని అధికారికంగా ధ్రువీకరించడంతో సాంకేతిక విచారణ వేగవంతం కావాలని కోరారు. వాస్తవాలు బయటపడే వరకు గందరగోళం సృష్టించకూడదని కూడా అన్నారు. రోహిత్ పవార్? డిమాండ్?కు మద్దతునేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ వర్గం) నాయకులు కూడా రోహిత్ పవార్ డిమాండ్‌కు మద్దతు తెలిపారు. అవసరమైతే సీబీఐ దర్యాప్తు జరిపించాలని, బాధ్యులెవ్వరైనా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. ఇది రాజకీయ అంశం కాదని, న్యాయం కోసం చేస్తున్న పోరాటమని తెలిపారు. ఏదేమైనా అజిత్ పవార్ విమాన ప్రమాదంపై దర్యాప్తు ఇప్పుడు ఉద్యమంగా మారింది. రోహిత్ పవార్ నేతృత్వంలో సాగుతున్న ఈ ఆందోళన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. పోలీసుల తదుపరి చర్యలపై అందరి దృష్టి నెలకొంది. అజిత్ పవార్ 1959 జులై 22న జన్మించారు. ఆయన తండ్రి అనంత్ రావ్ పవార్, సీనియర్ రాజకీయ నాయకుడు, మహారాష్ట్ర మాజీ సీఎం శరద్ పవార్‌కు సోదరుడు. బాబాయి శరద్ పవార్ అడుగుజాడల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అజిత్ పవార్, 1982లో తొలిసారి కార్పొరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ బోర్డుకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 16 ఏళ్ల పాటు పుణె జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. 1991లో తొలిసారి బారామతి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అనంతరం బాబాయి శరద్ పవార్ కోసం ఆ సీటును త్యాగం చేసి, రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చారు. 1991 ఉప ఎన్నికల్లో బారామతి అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు. ఈ నియోజకవర్గం నుంచి ఎనిమిది సార్లు మహారాష్ట్ర ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం సీఎం దేవేంద్ర ఫడణవీస్ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా బ్ష?యతలు చేపట్టారు. కానీ అనూహ్యంగా గత నెలలో విమాన ప్రమాదంలో కన్నుమూశారు.

# న్యాయవ్యవస్థలో అవినీతి పేరిట పాఠ్యాంశం! ఎన్‌సీఈఆర్‌టీ బుక్‌పై సుప్రీం కోర్టు నిషేధం



న్యాయవ్యవస్థలో అవినీతి' పాఠ్యాంశాన్ని 8వ తరగతి ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకంలో చేర్చడాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్‌సీఈఆర్‌టీ బాధ్యత వహించాల్సిందేనని స్పష్టం చేసింది. 'మరింత లోతైన విచారణ జరగాలి. బాధ్యులు ఎవరో తేలాలి. వారు మూల్యం చెల్లించుకోవాల్సిందే. కేసును మేము క్లోజ్ చేయము" సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అంతేకాకుండా, భారత్‌తో పాటు విదేశాల్లోనూ ఆ పుస్తకాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రతులను వెంటనే సీజ్ చేయాలని పేర్కొంది. ఆన్‌లైన్‌లో కూడా ఆ పుస్తకాన్ని విక్రయించడంపై నిషేధించింది. అటు కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్‌సీఈఆర్‌టీ చైర్మన్‌కూ నోటీసులు జారీ చేసింది. అంతకుముందు, సొలిసిటర్ జనరల్ తన వాదనలు వినిపిస్తూ ఈ ఉదంతానికి బాధ్యులైన వారు ఇకపై ఎన్‌సీఈఆర్‌టీతో పాటు ఏ మంత్రిత్వ శాఖతో కలిసి పనిచేయబోరని తెలిపారు. తమ మద్దతు న్యాయవ్యవస్థకేనని అన్నారు. బాధ్యులు ఎవరూ తప్పించుకోలేరని హామీ ఇచ్చారు. అయితే, ప్రధాన న్యాయమూర్తి మాత్రం ఈ చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ చర్యలతో ఎలాంటి ఫలితం ఉండదని అన్నారు. 'వారు తొలి తూటాను పేల్చారు. న్యాయవ్యవస్థకు గాయమైంది. రక్తం కారుతోంది. దీని వెనుక ఏదో లోతైన కుట్ర ఉన్నట్టు అనిపిస్తోంది. పక్కా ప్లాన్ ప్రకారం చేసినట్టు ఉంది' అని అన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ తాజాగా క్షమాపణలు చెప్పిన తీరుపై కూడా చీఫ్ జస్టిస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంలో అనుకోకుండా పొరపాటు జరిగిందని ఎన్‌సీఈఆర్‌టీ తన ప్రకటనలో పేర్కొంది. సరైన నిర్ణయం తీసుకోనందుకు విచారిస్తున్నామని వ్యాఖ్యానించింది. అయితే, న్యాయస్థానం మాత్రం అసంతృప్తి వ్యక్తం చేసింది. తాము ఆశించిన స్థాయిలో క్షమాపణ లేదని పేర్కొంది. ఈ విషయాన్ని తుషార్ మెహతా ప్రస్తావిస్తూ విచారణ మొదట్లోనే తాము బేషరతుగా క్షమాపణ చెబుతున్నామని అన్నారు. అయితే, ఆయన కామెంట్స్‌తో చీఫ్ జస్టిస్ విభేదించారు. ఎన్‌సీఈఆర్‌టీ ప్రకటనపై మీడియా కథనాలను ఉటంకిస్తూ ఆ ప్రకటనలో క్షమాపణ అన్న పదమే లేదని పెదవి విరిచారు. ఈ అంశంపై బుధవారం కేంద్ర ప్రభుత్వ వర్గాలు కూడా స్పందించాయి. సంబంధిత పాఠ్యాంశాన్ని తొలగిస్తామని పేర్కొన్నాయి. ఈ పాఠానికి బదులు స్ఫూర్తిమంతమైన ఇతర కథనాలు చేర్చి ఉండాల్సిందని అభిప్రాయపడ్డాయి.

# డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు పూర్తి బాధ్యత తప్పనిసరి



డిజిటల్ ప్రపంచంలో ప్లాట్‌ఫామ్‌లు ఇకపై బాధ్యత నుంచి తప్పించుకోలేవని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. తాము ప్రదర్శించే లేదా ప్రచురించే ప్రతి కంటెంట్‌కు పూర్తి బాధ్యత వహించాల్సిందేనని ఆయన కఠిన హెచ్చరిక చేశారు. ఆన్‌లైన్‌లో చిన్నారులు, సాధారణ పౌరుల భద్రతను కాపాడటం వారి ప్రాథమిక కర్తవ్యమని తెలిపారు. డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడిన కేంద్ర మంత్రి, వేల ఏళ్లుగా మనుషుల సమాజం నిర్మించుకున్న విశ్వాస వ్యవస్థలను డిజిటల్ వేదికలు దెబ్బతీయకూడదని సూచించారు. కుటుంబం నుంచి న్యాయవ్యవస్థ, మీడియా, శాసనసభ వరకు ప్రతి వ్యవస్థ నమ్మకంపై ఆధారపడి పనిచేస్తుందని గుర్తుచేశారు. అదే నమ్మకాన్ని డిజిటల్ ప్రపంచం కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఇప్పటివరకు తాము కేవలం వేదిక మాత్రమేనని చెప్పే రోజులు ముగిశాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచానికి ఆతిథ్య వేదికలుగా మారిన ఈ ప్లాట్‌ఫామ్‌లు తమ వద్ద ప్రసారం అయ్యే సమాచారంపై బాధ్యత వహించాల్సిందేనని చెప్పారు. ఒక హోటల్ యజమాని తన హోటల్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకునే బాధ్యత తీసుకున్నట్లే, డిజిటల్ వేదికలు కూడా తమ వద్ద హోస్ట్ అయ్యే కంటెంట్ చట్టబద్ధమా కాదా అన్నది పరిశీలించాలన్నారు. అల్గారిథమ్‌ల ద్వారా వ్యాప్తి చెందే సమాచారం మోసపూరితమైందా? పౌరులకు హాని కలిగిస్తుందా? చిన్నారులపై ప్రభావం ఉంటుందా? నేరాలకు దోహదపడుతుందా? వంటి ప్రశ్నలకు ప్లాట్‌ఫామ్‌లే సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. బాధ్యతను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఐ ఆధారిత కంటెంట్‌పై కూడా ఆయన ప్రత్యేకంగా ఆందోళన వ్యక్తం చేశారు. వేరొకరి ముఖం, గొంతు, వ్యక్తిత్వాన్ని అనుమతి లేకుండా ఉపయోగించి కంటెంట్ సృష్టించడం అనైతికమని, దానికి నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. డీప్‌ఫేక్‌ల ద్వారా లేనిది ఉన్నట్లు చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు. ఇలాంటి సాంకేతికతలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసా యని చెప్పారు. మీడియా పాత్రను ఉదాహరణగా తీసుకుంటూ, సమాచారాన్ని ధ్రువీకరించి మాత్రమే ప్రచురించడం, పాక్షికత లేకుండా వ్యవహరించడం, బాధ్యత వహించడం వంటి విలువల వల్లే మీడియాకు విశ్వసనీయత వచ్చిందన్నారు. ఇదే ధోరణిని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు కూడా అనుసరించాలన్నారు. త్వరగా మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా డిజిటల్ రంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలు అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. సమాజం కోరుతున్న ఈ మార్పును ప్లాట్‌ఫామ్‌లు గౌరవించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని కాపాడటమే భవిష్యత్తులో డిజిటల్ రంగ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఇక రైల్వే రంగంలో సాంకేతికతను మరింతగా ప్రోత్సహించేందుకు కేంద్రం 'రైల్టెక్' విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. స్టార్టప్‌లు, పరిశోధకులు సులభంగా రైల్వేలతో అనుసంధానం కావడానికి ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఎండ్ టు ఎండ్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ రూపంలో అమలు చేస్తామని వెల్లడించారు. కొత్త సాంకేతికతలను ప్రయోగాత్మకంగా అమలు చేసి రైల్వే సేవలను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. డిజిటల్ వేదికలు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజానికి మేలు చేసే దిశగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. పిల్లలు, పౌరుల భద్రతను కాపాడుతూ విశ్వసనీయ సమాచారాన్ని అందించడమే వారి ప్రధాన బాధ్యత అని ఆయన తేల్చిచెప్పారు.

# మనీ లాండరింగ్ కేసులో ఈడీ విచారణకు హాజరైన అనిల్ అంబానీ



**ముంబై, ఫిబ్రవరి 26:** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ మనీ లాండరింగ్ కేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. ఫెమా నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన కేసులో విచారణ నిమిత్తం ఆయన ఇవాళ ముంబైలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయానికి చేరుకున్నారు. కేసు నేపథ్యంవిదేశీ ఆస్తుల వివాదం: అనిల్ అంబానీ విదేశాల్లో అక్రమంగా ఆస్తులు కలిగి ఉన్నారని, వాటికి సంబంధించిన వివరాలను భారత అధికారులకు వెల్లడించలేదని ఆదాయపు పన్ను శాఖ, ఇతర సంస్థలు ఆరోపిస్తున్నాయి.. ఫెమా ఉల్లంఘనలు: విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం కింద నిబంధనలను అతిక్రమించి విదేశాలకు నిధులు మళ్లించినట్లు ఈడీ అనుమానిస్తోంది. దీనిపై వివరణ కోరుతూ అధికారులు ఆయనకు గతంలోనే నోటీసులు జారీ చేశారు. పండోరా పేపర్స్ లింక్: గతంలో సంచలనం సృష్టించిన 'పండోరా పేపర్స్' లీక్‌లోనూ అనిల్ అంబానీ పేరు ఉండటం గమనార్హం. బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్ వంటి దేశాల్లో ఆయనకు షెల్ కంపెనీలు ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. విచారణ వివరాలు: అనిల్ అంబానీ ఈడీ కార్యాలయానికి చేరుకుని అధికారుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఆయనకు సంబంధించిన వివిధ బ్యాంకు ఖాతాలు, విదేశీ పెట్టుబడులు, కంపెనీల లావాదేవీల పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. గతంలో యెస్ బ్యాంక్ ప్రమోటర్ రాణా కపూర్‌పై నమోదైన కేసులోనూ అనిల్ అంబానీ స్టేట్‌మెంట్‌ను ఈడీ రికార్డ్ చేసింది. వరుస ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న అనిల్ అంబానీకి ఈ తాజా విచారణ మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెట్టేలా కనిపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలపై అనిల్ అంబానీ లేదా ఆయన ప్రతినిధులు ఇప్పటివరకూ అధికారికంగా ఎటువంటి స్పందన ఇవ్వలేదు.

# యుద్ధ హెలికాప్టర్ ప్రచండ్‌లో ప్రయాణించనున్న రాష్ట్రపతి



: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రాజస్థాన్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా శుక్రవారం ఆమె జైసల్మేర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ 'ప్రచండ్ ' లో గగన విహారం చేయనున్నారు. అనంతరం భారత్ -- పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని పోఖ్రాన్‌లో వైమానిక దళం ఆధ్వర్యంలో 'వాయు శక్తి' పేరిట నిర్వహించనున్న విన్యాసాలను వీక్షించనున్నారు. ఎల్‌సీహెచ్ 'ప్రచండ్' అనేది స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి యుద్ధ హెలికాప్టర్. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ () ఈ యుద్ధ హెలికాప్టర్‌ను తయారుచేసింది. 2022 అక్టోబర్‌లో దీన్ని వాయుసేనలోకి ప్రవేశపెట్టారు. ఎడారుల నుంచి పర్వతాల వరకు విభిన్న ప్రాంతాల్లో దీన్ని నడపవచ్చు. ఈ హెలికాప్టర్ 5,000 మీటర్ల పైన ఎత్తులోనూ ఎగరగలదు. ముఖ్యంగా పర్వత ప్రాంత సరిహద్దుల వెంట మోహరింపునకు ఇది అనుకూలంగా ఉంటుంది. అధునాతన ఏవియానిక్స్, స్టెల్త్ ఫీచర్లు, రాత్రి వేళల్లోనూ దాడులు చేయగల సామర్థ్యం దీని సొంతం. క్షిపణులు, రాకెట్లు, 20 ఎంఎం గన్ వంటి ఆయుధాలను దీని ద్వారా ప్రయోగించవచ్చు. రాష్ట్రపతి ముర్ము 2023 ఏప్రిల్‌లో అస్సాంలోని తేజ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో ప్రయాణించారు. గత ఏడాది అక్టోబర్‌లో అంబాలాలో రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేశారు. దాంతో వాయుసేనకు చెందిన రెండు వేర్వేరు యుద్ధ విమానాల్లో ప్రయాణించిన తొలి రాష్ట్రపతిగా ముర్ము నిలిచారు. గత ఏడాది డిసెంబర్‌లో కర్ణాటకలోని కార్వార్ తీరంలో కల్వరి శ్రేణి జలాంతర్గామి 'ఐఎన్ఎస్ వాఘ్‌షీర్' లో ప్రయాణించారు.

# కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్‌పై హైడ్రామా ఢిల్లీ, సిమ్లా పోలీసుల మధ్య రోజంతా ఘర్షణ



**సిమ్లా:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఐఏ ఇంపాక్ట్ సమ్మిట్‌లో చొక్కాలు లేకుండా నిరసన తెలిపిన ముగ్గురు యువజన కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్‌లో హైడ్రామా జరిగింది. ఢిల్లీ, సిమ్లా పోలీసుల మధ్య రోజంతా ఘర్షణ, కేసు నమోదుకు దారితీసింది. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌లో నిందితులైన ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు తెలుసుకున్నారు. దీంతో బుధవారం ఉదయం 5 గంటలకు నాలుగు వాహనాల్లో సిమ్లా జిల్లాకు చేరుకున్నారు. మాండ్లి ప్రాంతంలోని ఒక రిసార్ట్‌పై ఢిల్లీ పోలీసులు రైడ్ చేశారు. అక్కడ బస చేసిన ముగ్గురు యువ కాంగ్రెస్ కార్యకర్తలు సౌరభ్ సింగ్, అర్బాజ్ ఖాన్, సిద్ధార్థ్ అవధూత్‌ను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి డీవీఆర్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాగా, కాంగ్రెస్ కార్యకర్తలను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలుసుకున్న హిమాచల్ ప్రదేశ్ పోలీసులు రంగంలోకి దిగారు. బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో మూడు వేర్వేరు చోట్ల ఢిల్లీ పోలీస్ వాహనాలను సిమ్లా పోలీసులు అడ్డుకున్నారు. సివిల్ డ్రెస్‌లో ఉన్న ఢిల్లీ పోలీసులను మూడు గంటల పాటు నిర్బంధించారు. వారిని స్థానిక కోర్టుకు తరలించారు. అయితే సిమ్లా పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరుపలేదు. మరోవైపు బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో అరెస్ట్ చేసిన నిందితులతో పాటు ఢిల్లీ పోలీసులు తమ వాహనాల్లో వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే కోర్టు బయట సిమ్లా పోలీసులు వారిని అడ్డుకున్నారు. మీడియా ప్రతినిధులు కోర్టు వద్దకు చేరడంతో చివరకు రాత్రి సమయంలో ఢిల్లీ పోలీసులను వెళ్లనిచ్చారు.

# 'కుట్రదారులకు శిక్ష పడాలి ఆ కాపీలను వెంటనే జప్తు చేయాలి' (ఎన్‌సీఈఆర్‌టీ) వివాదంలో కేంద్రంపై సీజేఐ ఫైర్



జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్‌టీ) ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం కొత్త పాఠ్యపుస్తకంలో న్యాయవ్యవస్థలో అవినీతిపై ఒక అధ్యాయాన్ని ప్రచురించడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ఈ వ్యవహారంపై, సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు చేసిన కుట్రేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి బాధ్యులెవరో తెలుసుకోవడం తమ విధి అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. బాధ్యులకు శిక్ష పడాలని స్పష్టంఎనిమిదో తరగతి పాఠ్యాంశ వ్యవహారంపై జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ప్రయోగించిన బుల్లెట్‌తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోందన్న ఆయన న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో లోతుగా పాతుకుపోయిన కుట్ర ఉందన్న సీజేఐ బాధ్యులకు శిక్ష పడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎన్?సీఈఆర్?టీ బుధవారం ఇచ్చిన వివరణలో ఎక్కడా క్షమాపణ అన్న పదమే లేదని, పైగా వారు తమ చర్యను సమర్థించుకుంటున్నారని సీజేఐ మండిపడ్డారు. ఆ కాపీలను వెంటనే జప్తు చేయాలి! ఎన్?సీఈఆర్‌టీ ముద్రించిన పుస్తకంలోని వివాదాస్పద అధ్యాయం ఉన్న భౌతిక, డిజిటల్ కాపీలను వెంటనే జప్తు చేయాలని సీజేఐ ఆదేశించారు. సదరు అధ్యాయం ఉన్న పుస్తకాన్ని ప్రింట్ చేయడం లేదా డిజిటల్ రూపంలో పంపిణీ చేయడంపై పూర్తిస్థాయి నిషేధం విధించాలని పేర్కొన్నారు. ఈ తప్పుకు బాధ్యులను చేస్తూ ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరించాలని ఎన్?సీఈఆర్‌టీ డైరెక్టర్, పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి, విద్యా మంత్రిత్వ శాఖకు సుప్రీంకోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషించింది! మరోవైపు, కేంద్ర విద్యా శాఖ తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పాఠ్యాంశం వ్యవహారంలో సుప్రీం కోర్టుకు భేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థించుకోవడం లేదని కోర్టుకు వెల్లడించారు. బాధ్యతాయుతమైన వ్యక్తులు అలాంటి పనిలో ఇకపై ఉండరని కోర్టుకు తెలిపారు. అది చాలా చిన్న పరిణామమని చెప్పిన సీజేఐ ప్రచురించిన పుస్తకం ఇప్పటికే మార్కెట్‌లో ఉందని, ఒక కాపీ తనకు కూడా వచ్చిందని తెలిపారు. ఈ అంశాన్ని పట్టించుకోకుండా వదిలేస్తే న్యాయవ్య వస్థపై ప్రజలకు నమ్మకం పోతుందని పేర్కొన్నారు. ఈ అంశంలో మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషించిందని సీజేఐ ధర్మాసనం అభినందించింది. ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా మీడియా నిలిచిందని కొనియాడింది. పాఠ్యాంశంపై మరింత లోతైన దర్యాప్తు జరగాలని భావిస్తున్నట్లు చెప్పిన ధర్మాసనం తదుపరి విచారణను మార్చి 11కు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా, ఈ విషయంపై బీజేపీ ఎంపీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా మీడియాతో మాట్లాడారు. "సుప్రీం కోర్టు ఈ సంఘటనను చాలా సీరియస్‌గా తీసుకుంది. సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈ కేసులో సొలిసిటర్ జనరల్ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. ఆయన దాని గురించి చాలా సానుకూలంగా ఉన్నారు. దీనికి ఎవరు బాధ్యులో తాము కనుగొంటామని, ప్రమేయం ఉన్న వారిని పట్టుకుని తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ పుస్తకాలు విడుదలైనా, వాటిని ఉపసంహరించుకోవాలి. దీనిపై బార్ చాలా ఆందోళన చెందుతోంది. ఇలాంటి చర్యను బార్ అంగీకరించదు. దాదాపు అందరు బార్ నాయకులు కోర్టులో ఉన్నారు. అలాంటి ఉత్తర్వును జారీ చేయడంలో సుప్రీంకోర్టుకు సహాయం చేస్తున్నారు. ఎన్?సీఈఆర్?టీ చర్య చాలా అభ్యంతరకరమె_నదని, ఆ అంశంపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని బార్ అభిప్రాయపడింది." మనన్ కుమార్ మిశ్రా పేర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌లో ఎస్-400 ఫైరింగ్



**న్యూఢిల్లీ:** ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్‌కు చెందిన లైవ్ యాక్షన్ వీడియోను భారతీయ వైమానిక దళం రిలీజ్ చేసింది. గత ఏడాది పాకిస్థాన్‌తో జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎస్-400 మిస్సైల్ వ్యవస్థ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే తొలిసారి ఈ క్షిపణి ఫైరింగ్‌కు చెందిన వీడియోను రిలీజ్ చేస్తున్నట్లు ఐఏఎఫ్ పేర్కొన్నది. సైనిక చరిత్రలోనే ఈ మిస్సైల్ వ్యవస్థ ఓ రికార్డును స్థాపించినట్లు పేర్కొన్నది. చాలా దూరం నుంచి గగనతలంలోనే విమానాన్ని షూట్ చేసినట్లు ఐఏఎఫ్ తన వీడియో ద్వారా వెల్లడించింది. రష్యా తయారీకి చెందిన ఎస్-400 డిఫెన్స్ సిస్టమ్.. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన ఓ యుద్ధ విమానాన్ని నేలకూల్చింది. సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న టార్గెట్‌ను ఎస్-400 క్షిపణి కూల్చినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ భూభాగంలో ఆ విమానాన్ని కూల్చివేసినట్లు అంచనా వేస్తున్నారు. అయితే ఆ ఘటనకు చెందిన రేడార్ దృశ్యాలను ఈ వీడియో ద్వారా రిలీజ్ చేశారు. శత్రువు చాలా దూరం ఉండవచ్చు.. కానీ కంటికి చిక్కకుండా ఉండలేడన్న టైటిల్‌తో వైమానిక దళం ఈ వీడియోను రిలీజ్ చేసింది.

# మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !

బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని



పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీ తంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి. తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

# పెన్షన్ల హామీ గుదిబండ కానుందా

**పెంచితే ఖజానాపై బారీగా భారం**

**పెంచకుంటే విపక్షాల నుంచి విమర్శలు**

**మల్లగుల్లాలు పడుతున్న అధికార పక్షం**




**హైదరాబాద్,ఫిబ్రవరి26:** ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారంపై విపక్ష బిఆర్ఎస్ ఎక్కడిక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బ్జడెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బ్జడెట్‌లో కేటాయింపులు చేయన్నుట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫించన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు మొదలుకాలేదు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాకే తమకు సమాచారం చేరుతుందని ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. పింఛను మొత్తాన్ని విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ప్రస్తుతం చేయూత పథకం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2016 చొప్పున, దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛను ఇస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు.. ఇప్పుడు పింఛన్ల పెంపుపై దృష్టి సారించింది. అయితే ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛను పెంచుతూ వెళ్లడమా అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

# ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

**- ఇన్‌స్టాలో వంద మిలియన్లు దాటిన ఫాలోవర్లు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అ÷-జ్గ÷ంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్ల సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

# పవిత్ర రోజాలో ఆరోగ్య రహస్యం (ఆధ్యాత్మికం)



**గుంటూరు,ఫిబ్రవరి26:** రంజాన్ మాసంలో ఉపవాసదీక్ష ప్రత్యేకతే వేరు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపావాస దీక్ష చేయడం ఆరోగ్య రక్షణ రహస్యం దాగివుంది. పవిత్ర గ్రంథమైన ఖురాన్ ప్రకారం ఉపవాస దీక్షలు పాటించడం ఆరోగ్యానికి మంచిదేనని గ్రంథాలు తెలుపుతున్నాయి. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసదీక్షలు చేపట్టడడంవల్ల ఎంతో పుణ్యం, మంచి ఆరోగ్యంగా ఉంటామని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొంటున్నాయి. సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారం తీసుకోవడం ద్వారా జీర్ణకోశ సంబంధ వ్యాధులు దూరమవుతాయని ప్రకృతి వైద్యులు స్పష్టం చేస్తున్నారు.రోజావల్ల జీర్ణకోశ వ్యాధులు దూరం సహర్, ఇఫ్తార్ వేళలో ఆహారాన్ని తీసుకోవడంలో ఎన్నో శాస్త్రీయ కారణాలు కనిపిస్తున్నాయి. రుషులు, సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారాన్ని తీసుకునేవారని, ఉద యం, సాయంత్రం వేళల్లో ఆహారాన్ని స్వీకరించడం ద్వారా ఎన్నో లాభాలున్నాయి. తీసుకున్న ఆహారం సంపూర్ణంగా జీర్ణమవుతుందని, జీర్ణశక్తి పెరుగుతుందని, దీంతో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. రోజా సమయంలో ఎక్కువగా పండ్లు ఫలాలు తీసుకుంటారని వీటిలో ఫోరిక్ యాసిడ్, కాల్షియం ఉంటాయి. ఇవి ఎనిమియాను దూరం చేస్తాయి.సంవత్సరంలోని 12 నెలల్లో పవిత్రమైన రంజాన్ మాసానికి విశేష ప్రాముఖ్యత ఉంది. సూర్యోదయానికి ముందు ఆహారం తీసుకోవడంలోనే ఆరోగ్యం దాగి వుందని ఇస్లాం బోధిస్తుంది. మహ్మద్ ప్రవక్త కూడా ప్రాతఃకాలానికి ముందే ఆహారాన్ని స్వీకరించేవారని ఆయన అనుచరులు ఎన్నో హదీసులలో వివరించారు. ఉపవాస వ్రతం రోజా ఈ మాసంలోనే విధిగా నిర్ణయించబంది. వేయి మాసాలకన్నా అత్యంత విలువైన రాత్రి లైలతుల్ ఖద్ర్ మానవాళి మార్గదర్శనం కోసం దైవం పంపిన పవిత్ర గ్రంథం ఖురాన్ కూడా ఈ మాసంలోనే అవతరించింది. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న రంజాన్ మాసం రోజాలు ఉండేవారికి అంత పుణ్యం ఉంటుందని ఇస్లామిక్ గ్రంథాలు తెలుపుతున్నాయి. రోజా వల్ల మానవులను మంచివారుగా సౌశీల్యవంతులుగా, దైవభీతి గలవారుగా తీర్చిదిద్ద డం, దీనివల్ల భక్తిని పెంచే అవకాశం ఉంది. స్త్రీ పురుషులందరూ రోజా వ్రతాన్ని తప్పనిసరిగా పాటించాలని దేవుడు ఆదేశించాడు. ఎవరైనా దీన్ని తిరస్కరిస్తే మతభ్రష్టులు, మార్గభ్రష్టులు అయ్యే అవకాశముంది. మానవుల బలహీనతలను, వారి కష్టసుఖాలను బాగా తెలిసిన దేవుడు ఉపవాసాలను విధిగా చేసినప్పటికీ కొందరికి కొన్ని మినహాయింపులు కూడా ప్రసాదించారు. చిన్నపిల్లలు, బాటసారులు, వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, మతిస్థిమితంలేని వారు అపరిశు ద్ధావస్తలో ఉన్న స్త్రీలు ఉపవాసవ్రతం నుంచి మినహాయింపు ఉంది.ఉపవాసాలు ఉండటంవల్ల మనుషులు ఆరోగ్య వంతులుగా ఉంటారని బ్లడ్ ప్రెషర్, షుగర్ సాధారణ స్థితికి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. జీర్ణ వ్యవస్థకు విశ్రాంతి కలుగుతుందని తెలిపారు. బరువు తగ్గడానికి ఉపయోగ పడుతుందనితెలిపారు.



# జింబాబ్వేతో మ్యాచ్ నుంచి అభిషేక్‌ను తీసేయండి

**• మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తీవ్ర వ్యాఖ్యలు**

టీ20 వరల్డ్ కప్ 2026 ఆరంభం నుంచే ఫామ్ కోల్పోయి పరుగులు చేయలేకపోతున్న టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మపై మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఫిబ్రవరి 26న జింబాబ్వేతో భారత్ ఆడబోయే 'మస్ట్-విన్' మ్యాచ్‌కు ముందు, అభిషేక్ శర్మకు విశ్రాంతి ఇచ్చి ప్రత్యామ్నాయంగా సంజూ సాంసన్‌కు అవకాశం ఇవ్వాలని భారత జట్టు మేనేజ్‌మెంట్‌కు సెహ్వాగ్ సూచించాడు. ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ 76 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఆ మ్యాచ్‌కు ముందు అభిషేక్ శర్మ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డక్ (హ్యాట్రిక్ డక్స్)తో పెవిలియన్ చేరాడు. యునైటెడ్ స్టేట్స్, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్, నెదర్లాండ్స్‌లపై అతను సున్నాకే అవుట్ అయ్యాడు. అయినా కూడా గౌతమ్ గంభీర్ మార్గదర్శకత్వంలో, సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా అభిషేక్ శర్మపై నమ్మకాన్ని కొనసాగిస్తూ అతనికి టోర్నీలో అవకాశాలు ఇస్తూనే వచ్చింది. ఈ పరిస్థితిపై స్పందించిన వీరేంద్ర సెహ్వాగ్, చెన్నైలో జరిగే జింబాబ్వే మ్యాచ్‌కు అభిషేక్ శర్మకు బ్రేక్ ఇచ్చి సంజూ సాంసన్‌ను ఆడించాలన్నాడు. "నేను ఉంటే అభిషేక్ శర్మకు విశ్రాంతి ఇచ్చి సంజూ సాంసన్‌ను ప్రయత్నించేవాడిని. ఎందుకంటే ఈ మ్యాచ్ ఒక్కటే ప్రయోగాలు చేయగలిగే అవకాశం. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడితే టోర్నీ నుంచి బయటపడతారు," అని క్రిక్‌బజ్‌తో మాట్లాడుతూ సెహ్వాగ్ అన్నాడు. ఈ మ్యాచ్ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ఫామ్ ఆధారంగా బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయాలని ఆయన జట్టు మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. "ఇంత కీలకమైన మ్యాచ్‌లో ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లతోనే భారత్ బరిలోకి దిగాలి. అభిషేక్ పూర్తిగా ఫామ్ కోల్పోయినట్లుగా కనిపిస్తున్నాడు కాబట్టి అతనికి కొంత విరామం ఇవ్వాలి," అని సెహ్వాగ్ చెప్పాడు. అయితే అభిషేక్ శర్మను ఈ కీలక మ్యాచ్‌లో పక్కన పెడతారా అన్న ప్రశ్నకు జట్టు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ మద్దతుగా మాట్లాడాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ 15 పరుగులు చేసిన విధానం తనకు ఆశాజనకంగా అనిపించిందని, అతనిపై ఎక్కువ ఒత్తిడి పెట్టడం సరికాదని కోటక్ అన్నాడు. "గత మ్యాచ్‌లో అభిషేక్ బాగానే కనిపించాడు. ఒక్క వ్యక్తిపై ఎక్కువగా ఆలోచించడం అవసరం లేదు. అలా చేస్తే అతనిపై ఒత్తిడి పెరుగుతుంది.





# గంభీర్‌కు రహానే చురకలు

మిండియా వెటరన్ ప్లేయర్ అజింక్యా రహానే భారత జట్టు మేనేజ్‌మెంట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 2026 టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా సౌత్ ఆఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఎదుర్కొన్న ఘోర పరాజయంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా జట్టు ఎంపికలో మేనేజ్‌మెంట్ అనుసరించిన వ్యూహాలను ఆయన తప్పుబట్టారు. మరీ ముఖ్యంగా అక్షర్ పటేల్‌ను కాదని వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవడంపై ఆయన ప్రశ్నించారు. భారత క్రికెట్ జట్టు మేనేజ్‌మెంట్ తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలపై అజింక్యా రహానే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా టీ20 ప్రపంచకప్ సూపర్-8 దశలో సౌత్ ఆఫ్రికాతో జరిగిన కీలక పోరులో భారత్ అనుసరించిన 'మ్యాచ్-అప్' వ్యూహాలను ఆయన తప్పుబట్టారు. ఎంపిక విషయంలో 'అతి తెలివి'ప్రదర్శించడం జట్టు ప్రదర్శనపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. ఒక రకంగా కోచ్ గంభీర్‌కు చురకలు అంటించాడు. సౌత్ ఆఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో స్టార్ ఆల్‌రౌండర్, జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌ను తుది జట్టు నుంచి తప్పించడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని రహానే పేర్కొన్నారు. "అక్షర్ పటేల్ జట్టులో లేకపోవడం చూసి నేను నిజంగా షాక్ అయ్యాను. జట్టులో ఏం జరుగుతుందో నాకు అర్థం కావడం లేదు. వాషింగ్టన్ సుందర్ మంచి ఆటగాడే కావచ్చు, అందులో ఎవరికీ సందేహం లేదు. కానీ అక్షర్ గత కొంతకాలంగా అన్ని రకాల పరిస్థితుల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నాడు. జట్టులో ప్రధాన ఆటగాడిని పక్కన పెట్టి ప్రయోగాలు చేయడం సరికాదు" అని రహానే 'క్రిక్ బజ్'తో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. సౌత్ ఆఫ్రికా టాప్ ఆర్డర్‌లో ముగ్గురు లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్లు (క్వింటన్ డికాక్, రియాన్ రికెల్టన్, డేవిడ్ మిల్లర్) ఉన్నారనే కారణంతో ఆఫ్-స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకున్నారు.

# విండీస్ విజయంతో మారిన టీమిండియా సెమీస్ లెక్కలు

హాట్ ఫేవరెట్స్ ట్యాగ్‌తో టి20 ప్రపంచకప్ 2026లో అడుగు పెట్టిన భారత జట్టుకు సెమీస్ చేరే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. గ్రూప్ దశలో వరుస విజయాలతో సూపర్ 8కు చేరిన భారత జట్టు.. ఒకే ఒక్క ఓటమితో సెమీస్ అవకాశాలను క్లిష్టంగా చేసుకున్నాయి. ఇప్పుడు భారత్ సెమీస్ చేరాలంటే మరో జట్టుపై ఆధారపడాల్సిన పరిస్థితి దాపురించింది. ఆదివారం జరిగిన పోరులో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా ఘోరంగా ఓడింది. ఏకంగా 76 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఫలితంగా టీమిండియా నెట్ రన్ రేట్ పాతాళానికి (-3.88) పడిపోయింది. ఇక సోమవారం జింబాబ్వేపై వెస్టిండీస్ గెలవడంతో టీమిండియా సెమీస్ చేరే అవకాశాలు మరింతగా సన్నగిల్లాయి. జింబాబ్వేపై వెస్టిండీస్ ఏకంగా 107 పరుగుల భారీ తేడాతో గెలిచింది. ఫలితంగా వెస్టిండీస్ నెట్ రన్ రేట్ ం5.350కి చేరుకుంది. ఇక జింబాబ్వే నెట్ రన్ రేట్ -5.350. ఈ స్థితి నుంచి జింబాబ్వే సెమీస్ చేరడం దాదాపు కష్టమే. అయితే భారత్ పరిస్థితి ఏంటంటే మాత్రం.. కష్టమనే చెప్పాలి. ఇప్పుడు భారత్ సెమీస్ చేరాలంటే రెండు పనులు జరగాలి. అందులో మొదటిది మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ భారీ తేడాతో నెగ్గాలి. ఇక రెండోది సౌతాఫ్రికా వెస్టిండీస్, జింబాబ్వేలపై గెలవాలి. అప్పుడు భారత్ 4 పాయింట్లతో సెమీస్ చేరుతుంది. ఒకవేళ సౌతాఫ్రికా వెస్టిండీస్ చేతిలో ఓడితే మాత్రం టీమిండియా సెమీస్‌కు చేరడం కష్టమే. ఎందుకంటే.. జింబాబ్వేపై సౌతాఫ్రికా గెలిచే



అవకాశాలు ఎక్కువ. దాంతో అప్పుడు సౌతాఫ్రికా వద్ద 4 పాయింట్ల ఉంటాయి. ఇక వెస్టిండీస్ సౌతాఫ్రికాపై గెలిచి భారత్ చేతిలో ఓడితే అప్పుడు విండీస్‌కు కూడా 4 పాయింట్లు ఉంటాయి. భారత్ తన చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే అప్పుడు టీమిండియా దగ్గర కూడా 4 పాయింట్లు ఉంటాయి. ఈ సమయంలో నెట్ రన్ రేట్ లెక్కలోకి వస్తుంది. ప్రస్తుతం విండీస్, సౌతాఫ్రికాల నెట్ రన్ రేట్ భారత్ కంటే ఎంతో మెరుగ్గా ఉంది. అలాంటి పరిస్థితుల్లో విండీస్, సౌతాఫ్రికాలు సెమీస్ కు చేరతాయి. భారత్, జింబాబ్వేలు ఇంటిదారి పడతాడు. గురువారం జింబాబ్వేతో జరిగే పోరులో టీమిండియా భారీ విజయాన్ని అందుకోవాల్సి ఉంది. ఎలా అంటే 150 పరుగుల లక్ష్యాన్ని 11 ఓవర్లలోపు ఛేదించడం.. లేదంటే 100 పరుగుల తేడాతో గెలవడం వంటివి చేయాలి. అప్పుడే భారత జట్టు నెట్ రన్ రేట్ మెరుగవుతుంది. పోరాడి గెలిస్తే మాత్రం నెట్ రన్ రేట్ మైనస్‌లోనే ఉంటుంది. సౌతాఫ్రికాతో జరిగిన పోరులో టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్ పై కూడా విమర్శలు వస్తున్నాయి. అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టడం ఏంటంటూ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక అదే సమయంలో వరుసగా విఫలం అవుతున్న తిలక్ వర్మ, అభిషేక్ శర్మలకు ఛాన్స్‌లు ఇవ్వడంపై కూడా మండిపడుతున్నారు.

# సూర్య కుమార్ కొత్త అపార్ట్‌మెంట్ కొనుగోలు



టీమిండియా పురుషుల టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ భార్య దేవీషా యాదవ్ ముంబైలోని చెంబూర్ ప్రాంతంలో 7.18 కోట్లకు ఒక లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసింది. ఆస్తి రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం ఈ ఒప్పందం ఫిబ్రవరిలో రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది. ఈ 1,516.20 చదరపు అడుగుల అపార్ట్‌మెంట్ గోద్రేజ్ స్కై టెర్రస్‌లో ఉంది. ఆసక్తికరంగా ఏడాది కాలంలో ఈ జంట మూడు అపార్ట్‌మెంట్‌లు కొనుగోలు చేసింది. ఈ ఫ్లాట్ 1,402 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాను కలిగి ఉంది . రెండు పార్కింగ్ స్థలాలతో వస్తుంది. ఈ లావాదేవీలో రూ.35.90 లక్షల స్టాంప్ డ్యూటీ, రూ. 30,000 రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించారు. 2025లో, దేవీషా యాదవ్ అదే బిల్డింగ్‌లో 17వ, 18వ అంతస్తులలో రెండు అపార్ట్‌మెంట్‌లను కొనుగోలు చేశారు. ఇప్పుడు ఇప్పుడు 18వ అంతస్తులో మరొక అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. మూడో అపార్ట్‌మెంట్‌ను ఫిబ్రవరి 20, 2026న కొనుగోలు చేశారు. ఈ లావాదేవీపై 35.90 లక్షల స్టాంప్ డ్యూటీ, 30,000 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించారు. ఈ ఫ్లాట్ రెండు పార్కింగ్ స్థలాలతో వస్తుంది. జూన్ 2028 నాటికి డెలివరీ చేయనున్నట్టు భావిస్తున్నారు. ఆస్తిని అమ్మింది గోద్రేజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్. స్క్వేర్ యార్డ్స్ డేటా ఇంటెలిజెన్స్ ప్రకారం, గోద్రేజ్ స్కై టెర్రసెస్ 1.05 ఎకరాల ప్రాజెక్ట్, ఇందులో 3బీఎఖ, 4బీఎఖ ఆప్షన్‌లు అందుబాటులో ఉన్నాయి. మార్చి 2024, ఫిబ్రవరి 2025 మధ్య, 25 అమ్మకాల రిజిస్ట్రేషన్లు జరిగాయి, మొత్తం 202 కోట్లు. సగటు ధర చదరపు అడుగుకు దాదాపు 52,433గా పేర్కొన్నారు.

# ఘనంగా అర్జున్ -సానియా ప్రీ వెడ్డింగ్ ఈవెంట్



## వచ్చే నెల 05న జరుగనున్న వివాహం

క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ కుమారుడు అర్జున్ తెందుల్కర్ వివాహం వచ్చే నెల 05న జరగనుంది. అర్జున్ తన స్నేహితురాలు సానియా చందోక్‌ను పెళ్లాడనున్నాడు. ఈ క్రమంలో సచిన్ ఇంట పెళ్లి పనులు షురూ అయ్యాయి. ఇప్పటికే ప్రధాని నరేంద్రమోదీ సహా పలువురు సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందించారు. తాజాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, నీతా అంబానీ జామ్‌నగర్‌లో అర్జున్ -సానియా ప్రీ వెడ్డింగ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో సచిన్ ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. ఈ ఈవెంట్‌లో సచిన్ మాట్లాడాడు. తమ కుమారుడి ప్రీ వెడ్డింగ్ ఈవెంట్‌ను నిర్వహించినందుకు ముకేశ్ అంబానీ కుటుంబానికి థాంక్స్ చెప్పాడు. 'మమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించినందుకు మీకు థాంక్స్. అర్జున్- సానియా జంటను ఆశీర్వదించేందుకు ఇది సరైన వేదిక. ఎప్పుడైతే మన కుమారుడు, ఎవరైనా అమ్మాయిని ఇంటికి తీసుకొచ్చి పరిచయం చేశాడంటే, అప్పుడే కొడుకు పెద్ద వాడయ్యాడని తెలుస్తుంది. వాళ్లు (అర్జున్- సానియా) ఒకరినొకరు ఇష్టపడుతున్నారు. నిన్ను ప్రేమించే వ్యక్తిని పెళ్లి చేసుకుంటున్నావు. అర్జున్ నిన్ను చూస్తూ గర్విస్తున్నా' అని సచిన్ కుమారుడి పట్ల ఎమోషనల్‌గా మాట్లాడాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'రెండేళ్ల కిందట అనంత్- రాధిక పెళ్లి జరిగిన ఈ జామ్‌నగర్‌లోనే మళ్లీ అర్జున్- సానియా వివాహ వేడుక కోసం మనం కలుసుకున్నాం. సచిన్- అంజలీ ఎల్లప్పుడూ మా కుటుంబ సభ్యులే. ఈరోజు మీకు ఆతిథ్యం ఇస్తున్నందుకు మాకు సంతోషంగా ఉంది. మా స్కూల్‌లో చదువుతున్నప్పటి నుంచి అర్జున్‌ను నేను చూస్తున్నా. ఇప్పుడు నీ జీవితంలో ముఖ్యమైన, అందమైన జర్నీని ప్రారంభిస్తున్నావు. సానియా నీ చుట్టూ పాజిటివిటీ ఉంది. మీ ఇద్దరు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాం' అని నీతా అంబానీ అన్నారు. కాగా, సచిన్ తెందుల్కర్‌కు అంబానీ కుటుంబంతో మంచి సంబంధాలు ఉన్నాయి. ముకేశ్‌తో సచిన్‌కు వ్యక్తిగతంగానూ అనుబంధం ఉంది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సచిన్ ముంబయి ఇండియన్స్‌కు ఆడుతున్నప్పటి నుంచి ఇంకా దగ్గరయ్యారు.

# శివమ్ దూబే బౌలింగ్ తీరుపై కైఫ్ విమర్శలు






టీమిండియా బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే బౌలింగ్ తీరుపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ విమర్శలు గుప్పించాడు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసే శివమ్ దూబే ఆల్‌రౌండర్ కాదని, కేవలం బ్యాటర్ మాత్రమేనని తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా సౌతాఫ్రికాతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా 76 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ ఘోర పరాజయంతో టీమిండియా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. దర్జాగా సెమీఫైనల్ చేరుతుందనుకున్న టీమిండియా ఇప్పుడు ఒత్తిడిని అధిగమించి తప్పనిసరిగా వరుస రెండు మ్యాచ్‌లు గెలవడంతో పాటు రన్‌రేట్‌పై కూడా ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. జింబాబ్వేతో గురువారం తమ రెండో సూపర్-8 మ్యాచ్‌కు టీమిండియా సిద్ధమైంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. శివమ్ దూబే బౌలింగ్ తీరుపై అసహనం వ్యక్తం చేశాడు. తుది జట్టులో సంజూ శాంసన్‌ను ఆడించాలన్నాడు. 'సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో ఫీల్డ్ సెటప్, బ్రెవిస్‌కు వైడ్ యార్కర్స్ వేయాలనే ప్రణాళికను చూస్తుంటే.. శివమ్ దూబే చాలా డిఫెన్సివ్‌గా బౌలింగ్ చేయాలనే ప్రయత్నంలో ఉన్నట్లు అర్థమైంది. అయితే ఎవడైనా 10వ ఓవర్‌లో డిఫెన్సివ్‌గా బౌలింగ్ చేస్తారా ఆ సమయంలో ఎవరైనా వికెట్ తీయడానికి అటాకింగ్ బౌలింగ్ చేస్తారు. నా అభిప్రాయం ప్రకారం శివమ్ దూబే కేవలం బ్యాటర్ మాత్రమే. అతను ఆల్‌రౌండర్ కాదు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసే ఆల్‌రౌండర్ టీమిండియాకు అవసరం లేదు. అతను అప్పుడప్పుడు ఒక వికెట్ తీయవచ్చు కానీ ఎప్పుడూ పరుగులు ఇచ్చుకుంటూనే ఉంటాడు. వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్‌లో అతను ఒకే ఓవర్‌లో నాలుగు సిక్సర్లు కూడా ఇచ్చే ప్రమాదం ఉందిటీమిండియా కాంబినేషన్‌లో సమతుల్యత లోపించింది. భారత్ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ల విషయంలో హద్దులు దాటి వెళ్తోంది. టాప్ 8 బ్యాటర్లలో ఆరుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లే ఉన్నారు. లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసం హార్దిక్ పాండ్యా ఐదో స్థానంలో వస్తున్నాడు. అదే మీ విన్నింగ్ ఫార్ములా అని మీరు భావిస్తే.. దానిని దృష్టిలో ఉంచుకుని జట్టును ఎంపిక చేయండి. ఆ లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసం సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకోండి' అని కైఫ్ సూచించాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో శివమ్ దూబే 2 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక వికెట్ తీసి 32 పరుగులిచ్చుకున్నాడు. ఈ ఏడాది దూబే 19.57 సగటుతో 7 వికెట్లు తీసాడు. అతని ఎకానమీ రేట్ 10 కంటే ఎక్కువగా ఉంది. బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తున్నా.. బౌలింగ్ అంత గొప్పగా లేదు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ కైఫ్ విమర్శలు గుప్పించాడు.

# ఒక్కటైన విజయ్ దేవరకొండ- రష్మిక





విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (విరోష్) పెళ్లి వేడుకలు రాజస్థాన్ ఉదయపూర్‌లోని ఌజ మెమెంటోస్ (ఎకాయా ఉదయపూర్) హోటల్‌లో ఘనంగా జరుగుతున్నాయి. సరిగ్గా ఉదయం 10 గంటల 10 నిమిషాలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడు ముళ్లు వేసినట్లు సమాచారం. అతికొద్ది మంది అతిథుల సమక్షంలో మేళ తాళాల నడుమ ఈ వేడుక అట్టహాసంగా జరిగిందని తెలుస్తోంది. ఉదయపూర్ ప్యాలెస్ వేదికగా అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా విజయ్ దేవరకొండ -- రష్మిక మందన్న ఏడడుగుల బంధంలోకి అడుగు పెట్టారు. దాదాపు 8 సంవత్సరాలుగా డేటింగ్ చేస్తున్న ఈ జంట ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టి అభిమానులను ఖుషీ చేశారు.విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటి కావడంతో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శు భాకాంక్షలు తెలుపుతున్నారు. అటు విజయ్ ఫ్యాన్స్, ఇటు రష్మిక ఫ్యాన్స్ ఖుషీ ఖుషీ అవుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు.

# టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..



పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్టైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు.ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.





# మృణాల్‌తో సినిమా చేయాలనుంది : అల్లు అర్జున్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్‌తో కలిసి పనిచేయాలనే తన ఆసక్తిని బయటపెట్టారు. 'పుష్ప 2: ది రూల్' చిత్రానికి ఉత్తమ నటుడిగా 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్న సందర్భంగా మృణాల్ పంపిన అభినందనలకు ఆయన ఈ విధంగా స్పందించారు. ఈ పరిణామంతో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందా అనే చర్చ మొదలైంది.ఇటీవల జరిగిన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో అల్లు అర్జున్ 'పుష్ప 2' చిత్రంలోని నటనకు ఉత్తమ నటుడి అవార్డును గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్ ఆయనకు ప్రత్యేకంగా పూల బొకేతో పాటు ఓ అభినందన సందేశాన్ని పంపారు. "ప్రతి ప్రదర్శనలో మీరు చూపించే అంకితభావం, తీవ్రత, అద్భుతమైన ప్రతిభ నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ పురస్కారం మీకు అన్ని విధాలా అర్హమైనది" అని మృణాల్ తన సందేశంలో పేర్కొన్నారు.మృణాల్ పంపిన బొకే, నోట్‌ను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన బన్నీ, భవిష్యత్తులో ఆమెతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు తెలిపారు. "థ్యాంక్యూ సో మచ్ మృణాల్ ఠాకూర్. మీ అభినందన చాలా మధురంగా ఉంది. ఎప్పటికైనా మీతో కలిసి పనిచేయాలని ఆశిస్తున్నాను" అని అల్లు అర్జున్ రాసుకొచ్చారు. ఇప్పటివరకు వీరిద్దరూ కలిసి నటించకపోవడంతో బన్నీ పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప' ఫ్రాంచైజీలోని మూడో భాగంతో పాటు లోకేశ్ కనగరాజ్, అట్లీ దర్శకత్వంలో సినిమాలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్, అడివి శేష్‌తో కలిసి నటించిన 'డకాయిట్'

# 'విష్ణు విన్యాసం' ఈవెంట్‌లో నవ్వులే నవ్వులు



టాలీవుడ్‌లో తనదైన కామెడీ టైమింగ్, సహజ నటనతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు మరోసారి నవ్వుల పండుగ పంచడానికి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'విష్ణు విన్యాసం'. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో శ్రీవిష్ణు తనదైన శైలిలో చేసిన సందడి అందరి దృష్టిని ఆకర్షించింది.ఈవెంట్‌కు శ్రీవిష్ణు చేతిలో ఓ కోతి బొమ్మను పట్టుకుని రావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. స్టేజ్‌పై కూడా ఆ బొమ్మను వెంట ఉంచుకోవడంతో, దీని వెనుక ఉన్న కథేంటని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. దీనిపై శ్రీవిష్ణు స్పందిస్తూ సరదా వ్యాఖ్యలు చేశారు. "ఈ రోజు నా గ్రహస్థితి బాగోలేదని ఓ జ్యోతిష్యుడు చెప్పారు. అందుకే ఓ కోతి పిల్ల పక్కన ఉంటే అంతా మంచి జరుగుతుందని సలహా ఇచ్చారు. అయితే నిజమైన కోతిని తెచ్చుకుంటే కరుస్తుందేమోనన్న భయంతో ఈ బొమ్మను తీసుకొచ్చాను" అంటూ నవ్వులు పూయించారు. తన సినిమాలో కూడా జాతకాలను, గ్రహాలను బలంగా నమ్మే వ్యక్తి పాత్రలో నటిస్తున్నానని ఆయన చెప్పడంతో, ఇది సినిమా ప్రమోషన్‌లో భాగమని అందరికీ అర్థమైంది. ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా శ్రీవిష్ణు మాట్లాడుతూ... 'విష్ణు విన్యాసం' ఒక హిలేరియస్ జాయ్‌రైడ్ అని అభివర్ణించారు. నిర్మాత సుమంత్ నాయుడు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందన్నారు. దర్శకుడు యదునాథ్ మారుతీ రావు చాలా కూల్‌గా సినిమాను అద్భుతంగా తీశారని ప్రశంసించారు. హీరోయిన్ నయన్ సారికకు ఈ చిత్రంతో మంచి పేరు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా ఫస్టాఫ్ యువతకు, సెకండాఫ్ కుటుంబ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని, థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ పూర్తి సంతృప్తితో వెళతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది

రీసెంట్ డేస్ లో కొంతమంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అవుతున్నారు. ఇప్పటికే మన దగ్గర యంగ్ బ్యూటీస్ చాలా మంది. ఒకొక్క సినిమాకు ఒకొక్క హీరోయిన్ పరిచయం అవుతుంది. అయితే ఓ ముద్దుగుమ్మ మాత్రం ఇండస్ట్రీలో నాయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 22ఏళ్ల ఆ ముద్దుగుమ్మ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఆమె అందానికి, నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె తొలి సినిమానే వందలకోట్ల కలెక్షన్స్ రాబట్టింది. స్టార్ హీరోలు కూడా ఆమె నటనకు, అందానికి ఫ్లాట్ అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఓ సినిమా సంచలనం సృష్టిస్తుంది. ఆ సినిమాతో 22 ఏళ్ల హీరోయిన్ రికార్డ్స్ తిరగరాస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు అనీత్ పద్ద. వయసు 22 సంవత్సరాలు. పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించిన ఈ వయ్యారి.. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయ్యారా సినిమాతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. జూలై 18న విడుదలైన ఈ సినిమా రూ. 570 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది అనీత్ పద్ద. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి ట్రై చేశారు. అనీత్ పద్ద.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చేస్తుందట. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది అనీత్ పద్ద. ఇప్పటికే పలు యాడ్స్ చేసింది. ఇక సయ్యారా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ఊహించని విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ సుందరి.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సయ్యారా సినిమాపై చాలా మంది సెలబ్రెటీలు, స్టార్ హీరోలు కూడా ప్రశంసలు కురిపించారు. హీరోహీరోయిన్స్ పై పొగడ్తలు కురిపించారు.
.............



# హుక్ స్టెప్ ను కాపీ చేశారా?



నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ప్యారడైజ్. ఈ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో నాని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీ బజ్ నెలకొంది. నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ తో పాటు యాక్షన్ మోడ్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా ప్యారడైజ్ సినిమా నుంచి ఆయా షేర్ అనే సాంగ్ ను విడుదల చేశారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సాంగ్ ని విడుదల చేశారు. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఎక్కడ చూసిన ఈ సాంగే వినిపిస్తుంది. అలాగే ఈ సాంగ్ లోని హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. నాని ఈ సాంగ్ లో డాన్స్ అదరగొట్టాడు. ముఖ్యంగా హుక్ స్టెప్ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సాంగ్ హుక్ స్టెప్ ను కాపీ చేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని మీమ్స్ వైరల్ అవుతున్నాయి.తాజాగా ఓ యూట్యూబర్ మాత్రం ఇందులో నాని వేసిన హుక్ స్టెప్ నాదే అని, కాపీ కొట్టేశారని అంటున్నాడు. బాబా జాక్సన్ పేరుతో ఉన్న ఓ ఇన్ఫ్లూయెన్సర్ సోషల్ మీడియాలో డాన్స్ వీడియోలతో పాపులర్ అయ్యాడు. డిఫరెంట్ డాన్స్ మూవీస్ తో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్నాడు. గతంలో ఓ ఫారెనర్ తో కలిసి ఈ డాన్సు స్టెప్ వేశాడు. అదే స్టెప్ ను ఇప్పుడు నాని ప్యారడైజ్ సినిమాలో కాపీ చేశారని అంటున్నారు. కొంతమంది నెటిజన్స్ ఆ రెండు వీడియోలను పక్కపక్కన పెట్టి ఒరిజినల్, కాపీ అంటూ పోస్ట్ లు పెడుతున్నారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

సంతృప్తి లేకపోవడమే
అన్ని దుఃఖాలకు కారణం
– బుద్ధుడు


భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# అనుబంధ సంచిక

శుక్రవారం ఫిబ్రవరి 14, 2026 పేజీలు : 08





వివరాలు 2లో


## జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సంకల్ప్ పౌండేషన్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత పై ప్రేరణాత్మక శిక్షణ తరగతులు

## జూబ్లీహిల్స్ ప్రాంతంలో
# అగ్ని ప్రమాదం



వివరాలు 3లో

## సర్కార్‌పై దళితుల భూముల
# వివాదం





వివరాలు 4లో

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సంకల్ప్ పౌండేషన్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత పై ప్రేరణాత్మక శిక్షణ తరగతులు





## వ్యక్తిగత ప్రచారం కోసం దేశ గౌరవాన్ని తాకట్టు పెడుతున్న మోదీ.. నెతన్యాహూతో భేటీ బాధ్యతారహితమైన చర్య..





**హైదరాబాద్, ఫిబ్రవరి 26 :** అంతర్జాతీయ న్యాయ సంస్థలు గాజాలోని హింసాత్మక ఘటనలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సమయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయేల్ (×ంతీుఖవశ్రీఱ)లో పర్యటించడాన్ని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి ( తప్పుపట్టారు. ఐసీసీ అరెస్ట్ వారెంట్లు ఎదుర్కొంటున్న నాయకుడితో ప్రధాని భేటీ కావడం అత్యంత బాధ్యతారాహిత్యపూరిత చర్య అని ఆమె తీవ్రంగా మండిపడ్డారు. భారతదేశం చరిత్రపరంగా ఎప్పుడూ శాంతి, న్యాయం, పీడిత ప్రజల హక్కులకు అండగా నిలిచిన దేశం. తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి ప్రారంభమైన భారత విదేశాంగ విధానం నైతిక ధైర్యం, తటస్థత, మానవ హక్కుల పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. కానీ నేడు నరేంద్ర మోడీ పాలనలో మన విదేశాంగ విధానం వ్యక్తిగత ప్రచారం, రాజకీయ లబ్ధి కోసం దుర్వినియోగం అవుతోందని రేఖ ధ్వజమెత్తారు. ఇజ్రాయేల్ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు బెంజాబిన్ నెతన్యాహుతో ప్రధాని నరేంద్ర మోడీ భేటీని డా. రేఖ బోయలపల్లి ఖండించారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. "ప్రపంచం న్యాయం కోసం నిలబడుతున్న సమయంలో, మోదీ ప్రభుత్వం మాత్రం న్యాయం పట్ల గౌరవం చూపకుండా, కేవలం ఫోటో–ఆప్స్, వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవడం కోసం దేశ గౌరవాన్ని తాకట్టు పెడుతోంది. ఇది భారతదేశ విదేశాంగ చరిత్రలో ఒక ప్రమాదకర మలుపు" అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం కేవలం ఒక విదేశీ పర్యటన కాదు. ఇది గల్ఫ్ దేశాలతో ఉన్న కీలక ఇంధన సంబంధాలు, కోట్లాది భారతీయ కార్మికుల ఉపాధి, భారతదేశ ఆర్థిక ప్రయోజనాలను ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని ఆమె

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశ ప్రయోజనాల కంటే ప్రచార రాజకీయాలు ముఖ్యమైపోయాయని నెతన్యాహుతో ప్రధాని భేటీ ద్వారా స్పష్టమైందని రేఖ విమర్శించారు. "భారతదేశం ఎప్పుడూ న్యాయం, శాంతి, మానవత్వం పక్షాన నిలిచిన దేశం. కానీ నేడు మోదీ నాయకత్వంలో, అదే భారతదేశం ప్రపంచ వేదికపై తన నైతిక స్థిరత్వాన్ని కోల్పోయే ప్రమాదంలో ఉంది. ఇది దేశ గౌరవానికి తీవ్ర నష్టం," అని రేఖ బోయలపల్లి పేర్కొన్నారు. భారతదేశ విదేశాంగ విధానం బీజేపీ ప్రచారం కోసం కాకుండా దేశ గౌరవం, దేశ ప్రయోజనాలు, ప్రపంచ శాంతికి తోడ్పడేలా ఉండాలని మోడీకి ఆమె హితవు పలికారు. మోడీ ప్రభుత్వం వ్యక్తిగత ప్రచార రాజకీయాలను పక్కన పెట్టి, భారతదేశం చారిత్రక విలువలను కాపాడాలని, ం, శాంతి పక్షాన నిలబడాలని డా. రేఖ బోయలపల్లి డిమాండ్ చేశారు.















**హైదరాబాద్ :** హైదరాబాద్ అబిడ్స్ లోని స్టాన్లీ గర్ల్ హైస్కూల్ ఆడిటోరియంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సంకల్ప్ పౌండేషన్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత పై ప్రేరణాత్మక శిక్షణ తరగతుల కార్యక్రమం జరిగింది.

### – ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, డీఈవో రోహిణి, యువ క్రీడాకారిణి నైనా జైస్వాల్, సంకల్ప్ పౌండేషన్ ప్రతినిధులు, మోటివేషన్ స్పీకర్స్, హైదరాబాద్ జిల్లాలోని పలు పాఠశాల పదవ తరగతి విద్యార్థులు.

### – మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగం

పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు బిడియం, భయం పోయి మానసిక ఒత్తిడి లేకుండా ఉండాలని సంకల్ప్ పౌండేషన్ సహకారంతో ఈరోజు మోటివేషన్ క్లాస్ లు ఏర్పాటు చేశారు. పదవ తరగతి జీవితంలో కీలక స్టేజి.. మీ జీవితం పదవ తరగతి పరీక్షల పై ఆధారపడి ఉంది.. మీరు సంవత్సర కాలం పాటు చదివారు.. మీకు ఉపాధ్యాయులు మంచి విద్యాబోధన అందించారు.. మీరు చదివిన దానిని పరీక్షల్లో ప్రశ్నపత్రం లో సమాధానాలు రాయాలి.. సివిల్స్ కి వెళ్లాలన్న పదవ తరగతి మార్కులు ఎన్ని వచ్చాయి అని చూస్తారు.. పదవ తరగతి తరువాత సైన్స్, మ్యాథ్స్, సోషల్ ఆ అని మీ ఎంపిక మీ ఇష్టం.. కానీ ఇప్పుడు అన్ని సబ్జెక్ట్ లు చదవాలి.. ఇది జీవితంలో తొలి మెట్టు..నేను కూడా 30 సంవత్సరాల క్రితం మాట్లాడాలి అంటే భయపడేది.. ఇప్పుడు అనర్గళంగా మాట్లాడగలుగుతున్న.. ప్రాక్టీస్ ముఖ్యమైంది.. నేను ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాం.. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇస్తుంది.. అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది.. చిన్న చూపు వద్దు.. ఇక్కడి నుండి అణిముత్యాలు బయటకు రావాలి.. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలి.. చదువు బాధ్యత లో ఎక్కడ నిర్లక్ష్యం లేకుండా ఉండాలి.. చదివి ఉన్నత శిఖరాలకు రావాలి.. అప్పుడే మీరు మీ కుటుంబం సమాజం బాగుపడుతుంది.. ఈ దశ కష్టపడి చదివేది.. అప్పుడు అభివృద్ధి జరుగుతుంది.. మీరు భవిష్యత్ సమాజానికి ఆదర్శంగా ఉండాలి.. చదివింది.. రివిజన్ చేసుకోండి.. చదివింది మరోసారి చదవండి.. జ్ఞాపక శక్తి పెంచుకోండి.. పరీక్షల సమయంలో టీవీ లు, సీరియల్ లకు దూరంగా ఉండాలి.. ముందు ప్రశ్నాపత్రం బాగా చదవాలి.. అప్పుడు ప్రశ్నపత్రం లో ముందుగా మీకు సులువుగా వచ్చే సమాధానాలు రాయండి.. హార్డ్ గా ఉన్న ప్రశ్నలకు ఆలోచిస్తే మీకు సమాధానాలు అవే వస్తాయి.. ఫ్రెండ్స్ తో, మొబైల్, టీవీ లతో సమయం వృథా చేసుకోవద్దు.. మీరు కష్టపడితేనే ఉన్నత స్థానాలకు వెళ్తారు..పదవ తరగతి పరీక్షలు కేవలం ఒక పరీక్ష మాత్రమే కాదు ఇది మీ భవిష్యత్తు పునాది వేయబోయే మొదటి పెద్ద అడుగు.. ఈ సమయంలో భయపడాల్సిన అవసరం లేదు. మీరు సంవత్సరం పొడవునా కష్టపడి చదివారు.. ఇప్పుడు చేయాల్సింది ఒక్కటే ఆత్మవిశ్వాసంతో, సమయపాలనతో ముందుకు సాగాలి.. ప్రతిరోజూ టైమ్‌టేబుల్ ప్రకారం చదవండి. ముఖ్యమైన అంశాలను రివిజన్ చేయండి.. రోజుకు ఒక టైమ్‌టేబుల్ తయారు చేసుకుని దాని ప్రకారం చదవాలి చిన్న చిన్న లక్ష్యాలు పెట్టుకుని వాటిని పూర్తి చేయాలి.. చదివినది మళ్లీ మళ్లీ చదవడం వల్ల జ్ఞాపక శక్తి బలపడుతుంది. పాత ప్రశ్నాపత్రాలు ప్రాక్టీస్ చేయడం చాలా ఉపయోగకరం. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి సరైన నిద్ర, సరైన ఆహారం తీసుకోండి. మీ తల్లిదండ్రుల ఆశలు, గురువుల మార్గదర్శకత్వం, మీ కృషి ఇవన్నీ కలిసి మీ విజయానికి దారి చూపిస్తాయి. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడం మీలో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.. చివరి నిమిషం టెన్షన్‌కు లోనుకాకండి మీరు చేయగలరనే నమ్మకం మీలో ఉండాలి. మీ అందరికీ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విజయం కలగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను.

భవిష్యత్
ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# జూబ్లీహిల్స్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం









**జూబ్లీహిల్స్** :జూబ్లీహిల్స్ ప్రాంతంలో మెట్రో పిల్లర్ నెంబర్ 1627 సమీపంలో ఉన్న మంగళ్య మంగళ గౌరీ బట్టల షాప్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించి దుకాణం పూర్తిగా దగ్ధమైంది..

**– ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పరిశీలన**

ఘటన సమాచారం అందుకున్న వెంటనే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

**– చర్యలు తీసుకోవాలని ఆదేశం**

స్థానికులతో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నగర హైడ్రా కమిషనర్ తో ఫోన్ మాట్లాడి ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**– అగ్నిమాపక సిబ్బందికి అభినందనలు**

అగ్నిమాపక సిబ్బంది సమయానికి స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంపై ఆయన అభినందనలు తెలిపారు.

జాగ్రత్తలు పాటించాలని కోరుమీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే, ఇటువ ంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా షాపులు, వాణిజ్య సముదా యాలలో విద్యుత్ వ్యవస్థలను తరచుగా తనిఖీ చేయాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలు కూడా విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

## కమిషనర్ టాస్క్ ఫోర్స్, ఖైరతాబాద్ జోన్: కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ మరియు విక్రయాల ముఠా గుట్టురట్టు – ఒక నిందితుడు అరెస్ట్

**ఖైరతాబాద్** క్రైమ్ నంబర్: 18/2026, ఖ/ంవష 318(4), 275 దీచీూ, లేక్ పోలీస్ స్టేషన్‌కేసు వివరాలు:విశ్వసనీయ సమాచారం మేరకు, హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (ఖైరతాబాద్ జోన్ టీమ్) లేక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.ఎస్. మఖ్తా, రైల్వే గేట్ సమీపంలో ఉన్న ఇంటి నంబర్ 6-3-1240/5 ప్రాంగణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో అత్యంత అపరిశు భ్రమైన వాతావరణంలో, మానవ ఆరోగ్యానికి హానికరమైన రీతిలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్నట్లు గుర్తించారు.నిందితుడి వివరాలు:పోలీసులు ఈ తనిఖీల్లో జసాని ఇల్యాన్ (21) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇతడు అబిడ్స్ నివాసి మరియు 'జీజీ ఫుడ్స్' పేరుతో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ వ్యాపారం చేస్తున్నాడు. తయారు చేసిన పేస్ట్‌ను బహిరంగ ప్లాస్టిక్ టబ్బులలో ఉంచడం వల్ల అది ధూళి, ఈగలు మరియు ఇతర కలుషితాలకు గురై, మానవ వినియోగానికి ప్రమాదకరంగా మారింది. ఇతడు ఎక్స్‌పైర్ అయిన ఖీూూా× లైసెన్స్ (చీశీ. 13624010000299) ఉపయోగిస్తూ, ఈ కల్తీ పేస్ట్‌ను హోటళ్లు మరియు కిరాణా షాపులకు సరఫరా చేస్తూ అక్రమ లాభాలు గడిస్తున్నాడు.స్వాధీనం చేసుకున్న సొత్తు:ఈ తనిఖీల్లో పోలీసులు మొత్తం 4000 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 40 ప్లాస్టిక్ టబ్బులలో ఉన్న 1600 కేజీల విడి పేస్ట్, 5 కేజీల కంటైనర్లు 130 (650 కేజీలు), 1 కేజీ కంటైనర్లు 900, 500 గ్రాముల కంటైనర్లు 300 (150 కేజీలు), 200 గ్రాముల కంటైనర్లు 3000 (600 కేజీలు) మరియు 50 గ్రాముల ప్యాకెట్లు 2000 (100 కేజీలు) ఉన్నాయి. వీటితో పాటు ఒక పెద్ద మరియు ఒక చిన్న గ్రైండింగ్ మెషీన్లు, 5 కేజీల పసుపు పొడి, 20 లీటర్ల ఎసిటిక్ యాసిడ్, 40 బస్తాల ఉప్పు (1000 కేజీలు) మరియు



సరఫరాకు ఉపయోగించే అశోక్ లేలాండ్ గూడ్స్ ఆటో (ఝా07ఖ+5664) సీజ్ చేయబడ్డాయిపట్టుబడిన నిందితుడిని మరియు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం లేక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ (ూఊూ) కు అప్పగించారు. ఈ అరెస్టును ఖైరతాబాద్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్, ఎస్.ఐ. జి. శ్రీకాంత్, లేక్ పి.ఎస్. ఎస్.ఐ. ఎన్. శివ శంకర్ మరియు సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.జారీ చేసిన వారు :ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కమిషనర్ టాస్క్ ఫోర్స్,ఖైరతాబాద్ జోన్, హైదరాబాద్ సిటీ

## హైదరాబాద్



### జూబ్లీహిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం – ప్రాణాలతో బయటపడిన ఆ నలుగురు



**హైదరాబాద్** నగరంలో అగ్నిప్రమాదాలు జరగడం, కొన్ని సార్లు ప్రజలు ప్రాణాలు కోల్పోవడం, మరికొన్నిసార్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడటం కొత్తేమీ కాదు. జనవరి నెలలో నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన ఐదుగురు మృతి చెందారు. ఈ విషాధ ఘటన మరువక ముందే ఫిబ్రవరి 20న అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఆదిత్య ఎన్‌క్లేవ్ భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ప్రాణాలతో బయటపడ్డారు. తాజాగా జూబ్లీహిల్స్?లోని ఓ వస్త్రదుకాణంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.

ప్రాణాలతో బయటపడిన ఆ నలుగురు : జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని ఓ వస్త్రదుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం కలకలం సృష్టించింది. చెక్‌పోస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఓ వస్త్ర దుకాణం వెలపల అంటుకున్న మంటలు క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. భవనానికి ముందు భాగంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్?తో చేసిన దేవాలయ నమూనా పూర్తిగా దగ్ధమైంది. గత కొంత కాలంగా స్టోర్ మూసి వేసి లోపల ఆధునీకరణ పనులు చేస్తున్నారు. వారం రోజులుగా నలుగురు అక్కడ పని చేస్తున్నారు. వారంతా మంటలు గమనించి అతి కష్టంమీద బయటకు వచ్చారు.

వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం : మొదటి అంతస్తు నుంచి వ్యాపించిన మంటలు నాల్గో అంతస్తు వరకూ వ్యాపించడం గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందిచారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ఘటనాస్థలంలో డీఆర్‌ఎఫ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సైతం చేరుకుని ఫైర్ సిబ్బందికి ఆటంకం కలగకుండా చూశారు.చనిపోతామని భయమేసింది : వారం రోజులుగా లోపల వెల్డింగ్ సహా ఇతర పనులు చేస్తున్న నలుగురు పనివాళ్లు ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మొదటి అంతస్తులో పని చేస్తుండగా తొలుత మంటలు కింద అంటుకోగా, క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. మంటలు చూసి వెంటనే అక్కడి నుంచి పై అంతస్తులకు వెళ్లారు. పొగలు దట్టంగా ఉండటంతో ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు. చివరకు మొదటి అంతస్తులో భవన అద్దాలను పగలకొట్టి బయటపడ్డారు. మంటలు వచ్చిన వెంటనే తమతో పాటు ఉన్న ఓనర్ బయటకు వెళ్లిపోయాడని, తమను అప్రమత్తం చేసి ఉంటే ఇంకా ముందే బయటకు వచ్చేవాళ్లమని పని వాళ్లు చెబుతున్నారు. ఓ దశలో శ్వాస ఆడక చనిపోతామని భయమేసిందని వెల్లడించారు. మరోవైపు ఘటనాస్థలాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పరిశీలించారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారుదర్యాప్తులో తెలుస్తుంది : 11.20 ఫైర్ కాల్ వచ్చిందని, మూడు ఫైర్ ఇంజన్లుతో మంటలు ఆర్పివేశామని ఘటనపై దర్యాప్తు చేస్తామని సికింద్రాబాద్ అగ్నిమాపక అధికారి శ్రీరాజు తెలిపారు. భవనానికి అగ్నిమాపక శాఖ అనుమతులు ఉన్నాయో లేదో అని దర్యాప్తులో తెలుస్తుందని అన్నారు. మంటలను ఆర్పేందుకు సుమారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







# డీసీసీలకు తలనొప్పి..!


**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 :** మొన్న జరిగిన పంచాయతీ, నిన్న జరిగిన మునిసిపాలిటీ ఎన్నికల్లో ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన విషయం తెలిసిందే. పార్టీ, ప్ర భుత్వ పనితీరుకు గీటురాయిగా





భావించిన ప్రతీ ఎన్నికలోనూ మెజారిటీ సాధిస్తుండటంతో కేడర్‌లో కొంత ఉత్సాహం పెరిగింది. కొత్త ఎమ్మె ల్యేలు, రాజకీయ అనుభవం లేనివారు.. పోల్ మేనేజ్‌మెంట్ తెలియని వారు అని చిన్నచూపు చూసిన ఇతర పార్టీ నాయకులు కూడా వారు చేసిన ఓట్ పోలరైజేషన్‌ను హర్షిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఇక స్థానిక సంస్థల ఎన్నికల ఘ ట్టంలో మిగిలింది పరిషత్ ఎన్నికలే.. ఆ తర్వాత పీఏసీఎస్‌లు మినహా అసెంబ్లీ వరకు మరే ప్రత్యక్ష ఎన్నికలు దాదాపు ఉండవని చెప్పవచ్చు. అయితే పరిషత్ ఎన్నికలు కొత్త డీసీసీలకు పెద్ద తలనొప్పిగా మారుతాయనే చర్చ నడుస్తోంది. సర్పంచు ఎన్నికలు పార్టీ గుర్తుపై జరగక పోవడంతో పార్టీ అధ్యక్షులకు పెద్దగా సమస్యలు తలెత్త లేదు.. ఎమ్మెల్యేలే మొత్తం భుజాన వేసుకుని కేడర్‌ను గ్రామాల్లో గెలిపించుకున్నారు. తర్వాత మునిసిపల్ ఎన్నికలు రావడం, పార్టీ గుర్తులపై ఎన్నికలు జరగడంతో సమస్య ప్రారంభమైంది. గత ప్రభుత్వ హయాంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పినట్లుగానే పార్టీ నడిచేది. పార్టీకి అధ్యక్షులు ఉన్నప్పటికీ వారు నామమాత్రులే.. అనేక చోట్ల జిల్లా అధ్యక్ష పదవులను కూడా ఎమ్మెల్యేలే నిర్వ హించారు. అప్పుడు పార్టీ, ప్రభుత్వం ఎమ్మెల్యే కేంద్రంగానే నడిచింది. కానీ కాంగ్రెస్ జాతీయ పార్టీ.. దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పార్టీని జాతీయ నాయకత్వం కూడా కీలకంగా భావి స్తుంది. ఈ క్రమంలో దాదాపుగా జిల్లా అధ్యక్ష పదవుల విషయంలో ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తగ్గించారు. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయంతో నడపాలని అధిష్ఠానం భావన.. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు అనుకూలంగా కనిపించడం లేదని చెప్పవచ్చు.

ఏ ఎన్నిక వచ్చినా పార్టీ, అధిష్ఠానం చెప్పే ఒకే ఒక్కమాట సర్వేలో ఎవరి పేరు వస్తే వారికే టిక్కెట్లు కేటాయిస్తాం.. కానీ వాస్తవంగా పార్టీలో సమన్వయలోపం కారణంగా ఎమ్మెల్యే టిక్కెట్ల దగ్గర నుంచి సర్పంచు వరకు ముఖ్య నేతల మధ్య వివాదాలే ఉంటున్నాయి. ఎవరి వర్గానికి వారు ప్రాధాన్యం ఇచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. సమన్వయలోపంతో చాలా గ్రామాలు, కౌన్సిలర్/ కార్పొరేటర్ స్థానాలు కూడా కోల్పోతున్న పరిస్థితులు గడిచిన రెండు ఎన్నికల్లో కనిపించాయి. పార్టీలో తమ బలం చూపించుకున్న వారు పార్టీ తరపున టిక్కెట్ ఇప్పించుకుంటే.. బలం చూపించుకోలేని ముఖ్యనేతలు రెబల్స్‌ను దింపి ఖర్చు చేస్తున్నారు. ఇటీవల మునిసిపాలిటీలో ఇలాంటి పరిణామాలు ఉమ్మడి జిల్లాలో కనిపించాయి. గద్వాల మునిసిపాలిటీలో బీఫాంలు అందజేయడం ఆ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డికి కత్తిమీద సాము అయ్యింది. ఎమ్మెల్యే వర్గం.. సరిత వర్గం మధ్య విభేదాలతో ఒక దశలో ఎమ్మెల్యే ఎన్నిక కంటే సవాల్‌గా మారింది. సులభంగా గెలవాల్సిన పీఠాన్ని ఎక్స్ ఆఫిషియో, స్వతంత్రుల ఓట్లతో చేజిక్కించుకోవాల్సి వచ్చింది. వనపర్తిలో ఎప్పుడూ అటు మేఘారెడ్డి, ఇటు చిన్నారెడ్డి మ ధ్య టిక్కెట్ల విషయంలో కొంత విభేదాలు ఉన్నాయి. పంచాయతీ ఎన్నికల్లో భారీగా కనిపించగా.. మునిసిపాలిటీ ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షుడు శివసేనా రెడ్డి సమన్వయం చేసుకున్నారు. కొంత టిక్కెట్ల కేటాయింపులో వర్గాల మధ్య సందిగ్ధత ఏర్పడినప్పటికీ.. ప్రచారం, పోల్ మేనేజ్‌మెంట్ సాఫీగా సాగింది. నారాయణపేట, నాగర్‌కర్నూలు జిల్లాల్లో పెద్దగా విభేదాలు బయట కు రాలేదు. ఈ రెండు జిల్లాల్లో మంత్రులు ఉండటం ఒక కారణం కాగా..

# సర్కార్‌పై దళితుల భూముల వివాదం








**సంగారెడ్డి:** సంగారెడ్డి టౌన్ సమీపంలో దళితులకు చెందిన 107 ఎకరాల అసైన్డ్ భూమిపై రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమాచారం. ఈ భూమి విలువ సుమారు రూ.500 కోట్లకు పైగా ఉండొచ్చని స్థానిక వర్గాలు అంచనా వేస్తున్నాయి.


ప్రతిష్టాత్మకమైన Indian Institute of Technology Hyderabad క్యాంపస్ ఎదురుగా ఉన్న ఈ భూమి బహిరంగ మార్కెట్లో ఎకరానికి రూ.3 నుంచి రూ.5 కోట్ల మధ్య ధర ఉండవచ్చని చెబుతున్నారు. పరిశ్రమల స్థాపన కోసం భూమి అవసరమని పేర్కొంటూ భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు వెల్లడైంది. ఈ భూములు దళిత, గిరిజన కుటుంబాలకు కేటాయించిన అసైన్డ్ భూములే కావడంతో విషయం వివాదాస్పదమైంది. పేదల జీవనాధారమైన భూములను స్వాధీనం చేసుకునే చర్యలపై ప్రతిపక్ష వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదే సమయంలో, ప్రభుత్వం మూసీ సుందరీకరణ వంటి ప్రాజెక్టుల కోసం కూడా విస్తృత స్థాయిలో భూసేకరణ చేపడుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ అంశంపై ప్రభుత్వ అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

# పేదవారి ఇంటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

**మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్న గారి మణికంఠ గౌడ్**
**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**

పేదవారి ఇంటి కల కాంగ్రెస్ తోనే సాధ్యమని 6వ వార్డు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్న గారి మణికంఠ గౌడ్ అన్నారు. మేడ్చల్ డివిజన్ పరిధిలోని 6వ వార్డులో నిర్మించుకున్న రెండు ఇందిరమ్మ ఇండ్లను మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా ఇండ్లను నిర్మించుకున్న చెలిమి మల్లేష్ సుభద్ర, వినయ్ వినోద్ శ్రీలేఖ, దంపతులకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని మణికంఠ గౌడ్ బహుమతిగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా మజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ మాట్లాడుతూ సొంత ఇల్లు నిర్మించుకోవాలన్న ఆశలు ప్రతి ఒక్కరికి ఉంటాయని, అయితే ఆ ఆశలు కేవలం సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని, పేదవారి జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగు నింపుతుందని తెలిపారు. 6వ వార్డుకు అడుగగానే 60 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, హరి వర్ధన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రామన్న గారి మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. 60 ఇండ్లను పేదవారికి తన చేతుల మీదుగా



అందజేయడం ఆనందంగా ఉందని మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎక్స్ ఎంపీటీసీ రమేష్, సూరి, శ్రీనివాస్, రాములు, దర్శన్, అంజి, పంజగరి శ్రీనివాస, మోనార్కు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక






# ఇది గొప్ప విషయం! ఎమ్మెల్యే బాలునాయక్ గారు హాజరై నివాళులు అర్పించి మా కుటుంబానికి ధైర్యం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు

**- పెద్దగట్టు సర్పంచ్ రామావత్ పద్మ నారాయణ నాయక్**







**దేవరకొండ..దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 27**
ఎమ్మెల్యే బాలునాయక్ గారి రాక మా నాన్నగారికి నిజమైన నివాళి.
ఎమ్మెల్యే హాజరు మా కుటుంబానికి గొప్ప మద్దతు.నాయకులు కూడా మా నాన్నగారి పట్ల గౌరవం చూపిస్తున్నారు.
మా నాన్నగారి సేవలను గుర్తు చేసుకుంటూ ఎమ్మెల్యే గారు ప్రసంగం చేశారు
ఇది మా కుటుంబానికి గొప్ప ఓదార్పు.
ఎమ్మెల్యే బాలునాయక్ గారి రాక మా నాన్నగారి ఆశలను నెరవేరుస్తుంది.
మా నాన్నగారి పట్ల ఎమ్మెల్యే గారి గౌరవం అభినందనీయం మరచిపోలేనీ విషయం చిరస్మరణీయం.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అఖిల భారత బంజార సేవా సంఘం మాజీ అధ్యక్షులు, బంజార సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు రామావత్ భీమా నాయక్ 9వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులుఅఖిల భారత బంజార సేవా సంఘం మాజీ అధ్యక్షులు, బంజార సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు శ్రీ రామావత్ భీమా నాయక్ గారి 9వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు దేవరకొండలోని స్థానిక బంజార భవనంలో ఘనంగా నివాళులర్పించారు చేసిన సేవలను స్మరించుకున్నారు. దేవరకొండ ప్రాంతంలోని బంజార సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారిలో చైతన్యం నింపిన దూరదృష్టి కలిగిన నాయకుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. బంజారుల హక్కుల సాధన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి అజరామరణమని, సమాజ అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్ గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ గారు, బంజార సంఘం నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని భీమా నాయక్ గారికి ఘనంగా నివాళులర్పించారు అని సర్పంచ్ రామావత్ పద్మ నారాయణ నాయక్ హర్షం వ్యక్తం చేశారు

# మానవ సంక్షేమమే దేశ లక్ష్యాలు కావాలి : కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 26 :** మానవ సంక్షేమం, సమగ్రాభివృద్ధి, సుస్థిర ప్రగతే దేశ లక్ష్యాలు కావాలని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూ సెనేట్ హాల్ లో సోషల్ సైన్సెస్, ఆర్ట్స్?? విభాగాల డీన్ ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన రెండురోజుల జాతీయ సదస్సు 'ఇంటిగ్రేటింగ్ ఎస్ డీజీస్ ఫర్ వికసిత్ భారత్ ఏ 2047: అచీవ్‌మెంట్స్?? అండ్ పాత్‌వేస్' అనే అంశంపై జరిగిన రెండురోజుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, సమగ్ర వైద్య సేవలు, వివక్ష నిర్మూలన వంటి అంశాలపై దృష్టి పెట్టడం ద్వారానే 'వికసిత్ భారత్ ఏ 2047' లక్ష్యం సాధ్యమవుతుందని, ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, సూచనలు అమలు చేస్తున్నాయని తెలిపారు.2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవాలని, తెలంగాణ రాష్ట్రం "రైజింగ్ తెలంగాణ" దిశగా 2030 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, పర్యావరణ వినాశనానికి మానవ ప్రవర్తనలో మార్పులు




అవసరమని, హరిత విప్లవం, నీలి విప్లవం, ఆర్థిక సంస్కరణల ద్వారా దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు.సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణం తరగతి గది నుంచే ప్రారంభం కావాలని, ఆరోగ్యకరమైన ఆహారం, సేంద్రీయ వ్యవసాయం వైపు ప్రయాణంలో వివేకం అవసరమని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫసర్ వల్లూరి ం మాట్లాడుతూ యువత మార్పుకు ఏజెంట్లు కావాలని, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు 45 మంది ట్రాన్స్‌ఫర్స్.. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా రాహుల్



తెలంగాణలో మళ్లీ భారీగా ఐఏఎస్ అధికారుల ట్రాన్స్‌ఫర్లు చోటు చేసుకున్నాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులు అయ్యారు. అదే సమయంలో ఆయనకు అదనపు బాధ్యతల కింద బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి పదవిని అప్పగించారు. మరోవైపు..
పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్.. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌కు అవకాశం కల్పించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్.. దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు.. ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. పలు జిల్లా కలెక్టర్లకు ఈసారి స్థాన చలనం కల్పించారు.సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శి – రాహుల్ బొజ్జా
పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ – సంజయ్ కుమార్
ఎస్పీడీసీఎల్ సీఎండీ – జితేశ్ వి. పాటిల్
కొత్త డిస్కం సీఎండీ – ముషారఫ్ ఫారూకీ
ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ – ఈ. శ్రీధర్
ఐటీ అండ్ సీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ – ఎన్. శ్రీధర్
ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం సెక్రటరీ – గౌరవ్ ఉప్పల్
డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ – ఎం. దాన కిషోర్
ఫైనాన్స్ శాఖ స్పెషల్ సెక్రటరీ – సిక్తా పట్నాయక్
ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ – బి.ఎం. సంతోష్
లేబర్ స్పెషల్ కమిషనర్ – పమేలా సత్పతి
కో ఆపరేటివ్ కమిషనర్ – పి.ఎస్. రాహుల్ రాజ్
దేవాదాయశాఖ కమిషనర్ – ఎం.హనుమంతరావు
ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారి – డి.దివ్య
మహబూబ్‌నగర్ కలెక్టర్ – బి. విజయేంద్ర
కరీంనగర్ కలెక్టర్ – చిత్ర మిశ్రా
హన్మకొండ కలెక్టర్ – చాహత్ బాజ్‌పాయ్
భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ – అంకిత్
యాదాద్రి కలెక్టర్ – అనురాగ్ జయంతి
జనగాం కలెక్టర్ – సందీప్ కుమార్ ఝా
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ – రిజ్వాన్ బాషా షేక్
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ – స్నేహ శబర్ష్
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ – గరిమా అగర్వాల్
వికారాబాద్ జిల్లా కలెక్టర్ – దీపక్ తివారీ
వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ – ఉమా శంకర్ ప్రసాద్
మెదక్ జిల్లా కలెక్టర్ – ప్రతిమా సింగ్

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



నల్లగొండ



# పట్టణంలో ఘనంగా భీమనాయక్ 9వ వర్ధంతి

**- బంజార సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు**

**- 16వార్డు కౌన్సిలర్స్ రుప్లా నాయక్ మరియు పాపనాయక్ పాండు నాయక్ నారాయణ నాయక్ పాండు నాయక్**

**- రామావత్ భీమా నాయక్ 9వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళుల**



**దేవరకొండ: భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి** అఖిల భారత బంజార సేవా సంఘం మాజీ అధ్యక్షులు, బంజార సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు శ్రీ రామావత్ భీమా నాయక్ గారి 9వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు దేవరకొండలోని స్థానిక బంజార భవనంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రుప్లానాయక్ పాప నాయక్ పాండు నాయక్ నారాయణ నాయక్ అందరూ కలిసి భీమానాయక్ గారి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాండు నాయక్ పాప నాయక్ నారాయణ గారు ఉన్నారు

## పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యం బాగుంటది కమిషనర్

**- మురికిని దగ్గరుండి శుబ్రం చేయిస్తున్న కమిషనర్ పూర్ణచందర్ రావు మరియు కౌన్సిలర్ రుప్లానాయక్ గారు**

**నల్లగొండ దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 27**





పట్టణం లోని 16వ వార్డ్ లో గవర్నమెంట్ హాస్పిటల్ వెనుకలో ఉన్న మురికి కాలువాను శుభ్రం చేపిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్ గారు మరియు మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ శానిటరీ సూపర్వైజ్ గారితో మన వార్డ్ కౌన్సిలర్ కేతవత్ రుప్లా నాయక్ గారు ఉదయాన్నే మన వార్డ్ శుభ్రం మరియు అభివృద్ధి కోసం పనీ చేపిస్తున వార్డ్ కౌన్సిలర్ గారు.కౌన్సిలర్ రుప్లానాయక్ గారు మాట్లాడుతూ వార్డ్ శుభ్రత మరియు అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడింది.మురికి కాలువ శుభ్రం చేయడం వల్ల పరిసరాలు స్వచ్ఛంగా ఉంటాయి.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ చర్యలు తీసుకుంటావార్డ్ కౌన్సిలర్ క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నారు.అని కమిషనర్ పూర్ణచందర్ రావు అన్నారుమున్సిపాలిటీ అధికారులు కూడా సహకారం అందిస్తున్నారు.వార్డ్ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేస్తున్నారు.అని కౌన్సిలర్ రుప్లానాయక్ గారు అన్నారుఈ కార్యక్రమం వల్ల వార్డ్ మరింత అభివృద్ధి చెందుతుంది.అన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భీమనాయక్ 9వ వర్ధంతి

**- అఖిల భారత బంజార సేవా సంఘం మాజీ అధ్యక్షులు, బంజార**

**- సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఎమ్మెల్యే బాలునాయక్**

**- రామావత్ భీమా నాయక్ 9వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు**








**దేవరకొండ: భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి** అఖిల భారత బంజార సేవా సంఘం మాజీ అధ్యక్షులు, బంజార సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు శ్రీ రామావత్ భీమా నాయక్ గారి 9వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు దేవరకొండలోని స్థానిక బంజార భవనంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు భీమా నాయక్ గారి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.., అఖిల భారత బంజార సేవా సంఘం అధ్యక్షులుగా భీమా నాయక్ గారు చేసిన సేవలను స్మరించుకున్నారు. దేవరకొండ ప్రాంతంలోని బంజార సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారిలో చైతన్యం నింపిన దూరదృష్టి కలిగిన నాయకుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. బంజారుల హక్కుల సాధన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి అజరామరణమని, సమాజ అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్ గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ గారు, బంజార సంఘం నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని భీమా నాయక్ గారికి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా భీమనాయక్ 9వ వర్ధంతి


**బంజార సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు**

**7డ8వార్డు కౌన్సిలర్స్ సాయి చంద్ర గౌడ్ డఅజయ్ చంద్ర నాయక్**

**రామావత్ భీమా నాయక్ 9వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



**దేవరకొండ: భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**



అఖిల భారత బంజార సేవా సంఘం మాజీ అధ్యక్షులు, బంజార సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు శ్రీ రామావత్ భీమా నాయక్ గారి 9వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు దేవరకొండలోని స్థానిక బంజార భవనంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ 78వార్డు కౌన్సిలర్స్ సాయి చంద్ర గౌడ్ డఅజయ్ చంద్ర నాయక్ భీమా నాయక్ గారి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్ నారాయణ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ -- 30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగింపు

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించిన జీఓ నంబర్ 252, జీఓ 103 సవరణలపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ.యు.డబ్లు.జె.ఫ్) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు పొడిగించనున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది.

**దేవరకొండ, భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 27:**
తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది.ఈ పిటిషన్‌లో, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరఫున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ వాదలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది.ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది.తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్ అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని, న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# కుమ్మెర మల్లన్న జాతర ఘటనపై నాగర్ కర్నూల్ ఎస్పీ మీడియా సమావేశం




**నాగర్ కర్నూలు జిల్లా...**
**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్:** 18.02.2026న కుమ్మెర మల్లన్న దేవాలయంలో దర్శనం సమయంలో రెండు వర్గాల మధ్య వివాదం. క్యూ లైన్ దాటేందుకు ప్రయత్నించారని పూజారి పెద్ద సాయిలు యాదవ్ వివరణ. శ్రీనివాస్ రెడ్డి డబ్బు అడిగి అశ్లీలంగా తిట్టాడని చంద్రకళ ఆరోపణ.సాయంత్రం 4:25 గంటలకు గణేష్ "కుమ్మెర గ్రామం వార్తలు" వాట్సాప్ గ్రూపులో ఆడియో పోస్ట్.
ఆడియోపై ప్రశ్నించగా గణేష్ రాయితో కొట్టడంతో శ్రీనివాస్ రెడ్డికి తలకు రక్త గాయం. రెండు వర్గాల మధ్య పరస్పర దాడులు. డయల్ 100కు కాల్ -- పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను స్టేషన్‌కు తరలింపు.కేసుల నమోదు
క్రైం నెం.53/2026 ఖ/గా 118(1), 352 తీ/ఖ 3(5) దీమా కింద శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదుతో నెం.66/2026 ఖ/గా 115(2), 352 తీ/ఖ 3(5) దీమా కింద గణేష్ ఫిర్యాదు. గణేష్, చంద్రకళకు మెడికల్ పరీక్షలు -- సాధారణ గాయాలు మాత్రమేపాప మరణం ఘటన 21.02.2026 ఉదయం 7:55కు రెండు నెలల పాప మృతిగా హాస్పిటల్‌లో ప్రకటింపు.మొదట మీజ, గ్రామీణకి కుటుంబం నిరాకరణ -- తర్వాత అనుమానాస్పద మృతి కేసు (ఖ/గా 194 దీమా) నమోదుపోస్టుమార్టం ప్రిలిమినరీ రిపోర్ట్: బాహ్య/అంతర్గత గాయాలు లేవు. హిస్టోపాథాలజీ, విసెరా రిపోర్టులు ఖీూకు పంపింపు -- ఫైనల్ రిపోర్ట్ పెండింగ్.మెడికల్ హిస్టరీ వివరాలు పాప 31 వారాల్లో ప్రీమచ్యూర్‌గా 1.44 కిలోల బరువుతో జననం (21.12.2025).
రెస్పిరేటరీ డిస్ట్రెస్, నియోనేటల్ సెప్సిస్ తదితర సమస్యలతో హైదరాబాద్‌లోని చికిత్సతాజా ఆరోపణలు22.02.2026న మౌనిక ఫిర్యాదు -- కులం పేరుతో దూషణ, దాడి ఆరోపణలు.
చట్టం కింద క్రైం నెం.61/2026 నమోదు.-1 శ్రీనివాస్ రెడ్డి, గా-2 మధు రెడ్డి,గా-3 శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ -- రిమాండ్.
మిగతా నిందితుల కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు.
పోలీస్ ముఖ్య గమనికలు 18.02.2026 మొదటి ఫిర్యాదులో పాపపై దాడి ప్రస్తావన లేదు. సంఘటన నుంచి మరణం వరకు పాపకు చికిత్స తీసుకున్న ఆధారాలు లేవు. కుటుంబం ఐడెంటిటీ ప్రూఫ్, ఇతర వివరాలు ఇవ్వడంలో సహకరించడం లేదు. స్వతంత్ర సాక్షుల స్టేట్మెంట్లు సేకరణలో పోలీసులు. గాయాల వల్ల మృతి నిర్ధారణ అయితే మర్డర్ సెక్షన్లు చేర్చుతామని ఎస్పీ తెలిపారు,

## వరంగల్



# పీఏసీఎస్ సీఈఓ ధర్మవీర్ తెల్కపల్లికి ప్రతిష్టాత్మక అవార్డ్ అందజేత...




**నాగర్‌కర్నూలు జిల్లా, పీఏసీఎస్ తెల్కపల్లి**
సంస్థకు సహకార రంగంలో ప్రతిభకు గాను ఎన్‌సీడీసీ రీజినల్ అవార్డు -- 2025 లభించింది.ఈ అవార్డును సహకార సంఘాల రిజిస్ట్రార్ ఒ కమిషనర్ శ్రీ కె. సురేంద్ర మోహన్, ఐఏఎస్ , సంఘ సీఈఓ శ్రీ ధర్మవీర్ కి అందజేశారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్‌లో ఘనంగా నిర్వహించబడింది.పీఏసీఎస్ తెల్కపల్లి సంస్థ సహకార మంత్రిత్వ శాఖ ప్రారంభించిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, రైతులకు వివిధ సహకార సేవలను మెరుగ్గా అందిస్తూ ఆదర్శంగా నిలిచింది. ఈ కృషిని గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ కె. సురేంద్ర మోహన్, ఐఏఎస్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి రైతులకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీవో శ్రీ రఘునాథరావు గారు, పర్సన్ ఇన్‌చార్జ్ శ్రీ మధురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ తెల్కపల్లి సీఈఓ శ్రీ ధర్మవీర్ మాట్లాడుతూ, రైతులకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు తమ సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# కాకతీయ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు ఏబీవీపీ సంతకాల సేకరణ



**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 26** : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ భూముల పరిరక్షణకు విద్యార్థులచే సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ, మేకల జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ వదిలివెళ్లిన యూనివర్సిటీ భూమిని తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు.యూనివర్సిటీకి చెందిన భూములు కబ్జాకు గురి కాకుండా వెంటనే ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని, కబ్జాకోరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. యూనివర్సిటీ ఆస్తులను కాపాడటం ప్రతి విద్యార్థి బాధ్యతని, భవిష్యత్తులో కూడా భూముల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జ్? నిమ్మల రాజేష్, మహేందర్, వేణు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్





# నిందితులను అరెస్టు చేయకపోతే హైదరాబాద్ ను దిగ్బందిస్తాం

**-రాష్ట్ర ఉద్యమంగా కుమ్మెర దాడిని ముందుకు తీసుకెళ్తాం**

**-మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**





**నాగర్ కర్నూల్ జిల్లా : భవిష్యత్ ప్రజా పాలన రఘు సాగర్ :** చిన్నారిని చంపిన ఘటనలో నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపకపోతే హైదరాబాద్ ను దిగ్బందిస్తామని, ముఖ్యమంత్రి ఇంటిని, సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కుమ్మెర జాతర ఘటనలో చిన్నారిని కోల్పోయిన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరాన్ని తలసాని శ్రీనివాస్ యాదవ్ బృందం సందర్శించి బాధితులను పరామర్శించారు. అనంతరం దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడుతూ 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కుల మతపరమైన ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. రెండు నెలల పాపకు కొమ్మెర జాతరలో ఘటనకు ఏమి సంబంధం అని పెద్దల మధ్య ఘర్షణ చిన్నారి ప్రాణాలను బలిగొనడం బాధాకరమన్నారు. కుల అహంకారంతో ఈ దాడి జరిగిందని దీనికి బాధ్యులైన వారు ఎంతటి వారైనా పార్టీలకు అతీతంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల మధ్య ఐక్యత లేకపోతే ఇలాంటి ఘటనలను నిత్యం చవిచూడాల్సి ఉంటుందని, ఐక్యమత్యంతో ఉంటూ ఇలాంటి సంఘటనలను తిప్పి కొట్టాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం జరిగే వరకు కలిసికట్టుగా పోరాటాలు సాగిద్దామని పిలుపునిచ్చారు. నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమంతో పాటు హైదరాబాద్ ను దిబ్బందించేందుకు కూడా ప్రణాళిక అబద్ధంగా ముందుకు వెళ్తామని ఇందుకోసం వారం రోజుల సమయం ప్రభుత్వానికి ఇస్తున్నామని ఆయన అన్నారు. ఈ ఉద్యమాన్ని బహుజనలు అందరూ కలిసి రాష్ట్రవ్యాప్తంగా చేయాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులను ప్రజాసంఘాల నాయకులను ప్రతిపక్ష పార్టీల నాయకులను టార్గెట్ చేసి కేసులు పెడుతూ జైల్లో పెడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారి చిన్నారి మృతి ఘటన కలిచి వేసిన పాలకులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. నాగర్ కర్నూల్ ఎస్పీ ప్రెస్ కు ఒక బులెటిన్ ను జారీ చేసి అందులో బాధితులకే నిందితులుగా చూపడం ఫోరెన్సి నివేదికలు వైద్యుల నివేదికలు రాకముందే చిన్నారి మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని అంతర్గతంగా కూడా గాయాలు లేవని ముందే ప్రకటించడం... ఘటన జరిగిన సమయంలో కుమ్మెర గ్రామంలో ఆ చిన్నారి లేదని చెప్పడం బట్టి చూస్తే కేసును తప్పుదోవ పట్టించడానికి పోలీసులు పాలకులు కుట్రలు పన్నుతున్నారని స్పష్టమవుతుంది అన్నారు. అగ్రవర్ణ దాడులను తిప్పి కొట్టాలంటే బహుజనులలో ఐక్యత అవసరమన్నారు. పట్టణాల నుంచి గ్రామాల వరకు బహుజనుల జనాభా అధికంగా ఉన్న రాజ్యాలను ఏలుతున్నది మాత్రం అగ్రవర్ణాలని ఆయన దుయ్య బట్టారు. వారం రోజుల్లో నిందితులను అరెస్టు చేసి జైల్లో పెట్టకపోతే అసెంబ్లీలో కొమ్మెర బాధితుల అంశాన్ని లేవనెత్తుతామని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. పోలీసు వ్యవస్థ పాలకులకు కొమ్ముకాయ వద్దని న్యాయం వైపు ఉండాలని హితవు పలికారు. బడుగు బలహీనవర్గాలకు గుడికి పోయే అర్హత కూడా లేదా అని ఆయన ప్రశ్నించారు. బడుగు జాతిపై మీరు చేస్తున్న దాడులు గమనిస్తే బహుజనులు తిరగబడితే అగ్రవర్ణాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. బాధితులకు తమ పార్టీ అందగా ఉంటుందని ప్రభుత్వం కుమ్మెర బాధిత కుటుంబాలకు న్యాయం చేసే దిశగా నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపకపోతే ముఖ్యమంత్రి ఇంటిని సెక్రెటరీ ముట్టడిని చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం బాధితులను పరామర్శించి మీకు అండగా ఉంటామని భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ మున్సిపల్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారం







**నాగర్ కర్నూల్ జిల్లా : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్** :మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం హిందూ, మైనారిటీ, క్రిస్టియన్ మత పెద్దల ఆశీర్వాదంతో భాధ్యతలు స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లిఎమ్మెల్యే డా. కుచ్చుకుళ్ల రాజేష్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్మన్‌గా తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్‌గా బాదం రమేష్ గారు బాధ్యతల స్వీకారం చేశారు.అనంతరం నూతన కౌన్సిల్ సభ్యులు కూడా తమ తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ పట్టణ అభివృద్ధికి కొత్త పాలకవర్గం సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, శు భ్రత, తాగునీరు, రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు పాలకవర్గం కృషి చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు ,ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అచ్చంపేట సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష



**అచ్చంపేట : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ జలగం సురేందర్** :అందరికీ నమస్కారం... ఈరోజు అచ్చంపేట పోలీస్ స్టేషన్ నందు అచ్చంపేట సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లిడ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష కార్యక్రమంలో అన్ని మండలాలకు చెందిన దాదాపు 107 మంది ఆటో,లారీ, క్యాబ్ మొదలగు డ్రైవర్లు ఉచిత పరీక్షను సద్వినియోగం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజు, అచ్చంపేట ఎస్సై కె.సద్దాం హుస్సేన్ మరియు ఇతర సబ్ డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు. అచ్చంపేట లో, శివాని ఆప్టికల్ కు చెందిన ఆప్టిమెట్రీషియన్‌రెడ్డి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

# శ్రీకృష్ణ భగవాన్ విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు..







**అచ్చంపేట: భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్టు జలగం సురేందర్ :** పదర మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజస్తంభం (శిఖర)మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న..ూజజ ఉపాధ్యక్షులు ఐజజ అధ్యక్షులుడ అచ్చంపేట మీూ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు జదీవీ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధఈ కార్యక్రమం పై ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ..పదర మండల కేంద్రంలోని రుక్మిణి సత్యభామ శ్రీకృష్ణ భగవాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు ముందుగా శ్రీకృష్ణ దేవస్థాన కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు..ఈ దేవాలయ అభివృద్ధికి నా సొంత నిధుల ద్వారా ప్రత్యేక దృష్టి సాధించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని మాట ఇవ్వడం జరిగింది.శ్రీకృష్ణ భగవాన్ దేవాలయం మద్దిమడుగు పుణ్యక్షేత్రమైన దర్శనానికి వెళ్తున్న భక్తులు శ్రీకృష్ణ దేవాలయం కూడా దర్శించుకోవాలనే ఆలోచనతో ఆలయ అభివృద్ధికి తోడ్పాటున అందిస్తాను.రుక్మిణి సత్యభామ శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజస్తంభ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా ఆహ్వానించినందుకు ముందుగా దేవాదాయ కమిటీ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ప్రజా పాలన ప్రభుత్వంలోని దేవాలయాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సాధించి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఎమ్మెల్యే గారి నిధులతో అభివృద్ధికి సహకరించడం జరుగుతుంది..రాబోయే రోజుల్లో శ్రీకృష్ణ భగవాన్ దేవాలయంపై అన్ని రకాలుగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సదుపాయం ,వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సాధించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతి నిధులు, స్థానిక సర్ప ంచ్, ఉప సర్పంచ్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ శాఖ ప్రభుత్వ అధికారులు, పత్రికా విలేకరులు, , పాల్గొనడం జరిగింది..